జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 02, మే 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం




## చంద్రబాబుని కలిసిన ప్రొఫెషనల్స్...

"మేము సైతం మన రాష్ట్రము కోసం" అంటూ ప్రతి గ్రామంలో రాష్ట్రంలో చంద్రబాబు అవసరాన్ని తెలియజేస్తూ రాష్ట్రం అంతటా కాంపెయిన్ చేస్తున్న ప్రొఫెషనల్స్ చీరాలలో బాబుని కలిసి సంఘీభావం ప్రకటించిన దృశ్యం






# జగన్‌కు రెడ్ల ఝలక్!

- వైసీపీకి రెడ్లు దూరం
- పల్నాడు నుంచి నెల్లూరు వరకూ వ్యతిరేక పవనాలు
- రాయలసీమలో వైసీపీ-టీడీపీ వైపు చీలిన రెడ్లు
- వాలంటీర్లను తెచ్చి తమ పలుకుబడిని దెబ్బ తీశారన్న ఆగ్రహం
- ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలో కూడా తమకు విలువ ఉండేదని స్పష్టీకరణ
- టీడీపీ హయాంలోనే గౌరవం ఉండేదని వాపోతున్న రెడ్డి సర్పంచులు
- వాలంటీర్ల వ్యవస్థతో గ్రామాల్లో తమ పెత్తనం దెబ్బతీశారని కన్నెర్ర
- బిల్లులు ఇవ్వకుండా ఆర్థికంగా దెబ్బతీశారన్న అసంతృప్తి
- దానితో రంగంలోకి దిగిన రెడ్డి సంఘాలు
- వైసీపీకి ఎందుకు ఓటేయాలని నిలదీసిన విశాఖ రెడ్లు
- దానితో ఖంగుతిన్న రెడ్డి సంఘం నేతలు
- పల్నాడులోనూ అదే తిరుగుబాటు
- ఓటేస్తాం కానీ పార్టీని భుజానకెత్తుకోలేమని స్పష్టీకరణ
- వాలంటీర్లతోనే ఓట్లు వేయించుకోమని నిష్ఠూరాలు

(మార్తి సుబ్రహ్మణ్యం)

రెడ్లు అంటే కాంగ్రెస్. కాంగ్రెస్ అంటే రెడ్లు. ఇది ఒకప్పుడు. వైసీపీ ఆవిర్భవించిన తర్వాత రెడ్లంటే వైసీపీ. వైసీపీ అంటే రెడ్లు. ఇదీ లెక్క. రెడ్డి సామాజికవర్గం ఉమ్మడి రాష్ట్రంలో సాంప్రదాయకంగా కాంగ్రెస్‌కు, మానసిక మద్దతుదారుగా కొనసాగింది. రాష్ట్ర విభజన తర్వాత.. వైఎస్ తనయుడు జగన్ వైసీపీ స్థాపించిన వైసీపీని రెడ్లు సొంతం చేసుకున్నారన్నది తిరుగులేని నిజం.

జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత, తమను అందలం ఎక్కిస్తారని గ్రామ-పట్టణ స్థాయి రెడ్లు ఆశించారు. ఆ అంచనాతోనే గత ఎన్నికల్లో సొంత డబ్బు ఖర్చు చేసి, పార్టీని గె లిపించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత తమ పరిధిలో కాంట్రాక్టు పనులు చేసుకుని, ఆర్థికంగా లాభపడవచ్చని గ్రామాలను శాసించే రెడ్లు ఆశించారు. కానీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే వారి ఆశలు ఆవిరయ్యాయి.

జగన్ తన చుట్టూ ఉన్న కొందరు ధనిక రెడ్లు, పారిశ్రామికవేత్తలకు మినహా గ్రామ-పట్టణ స్థాయిలోని తమ లాంటి రెడ్లను పట్టించుకోవడం లే దని భావించారు. గ్రామాల్లో సొంత ఖర్చులతో నిర్మించిన రోడ్డు, ఇతర పనులకు బిల్లులు ఇవ్వలేదు. దానితో అప్పులవారి బాధ ఎక్కువై, చాలామంది రెడ్డి సర్పంచులు గ్రామాలు వదలి హైదరాబాద్ వెళ్లి కూలీ పనులు చేసుకున్న అవమానకర పరిస్థితి.

అప్పుల బాధకు తాళలేక అనేక మంది సర్పంచులు ఆత్మహత్య చేసుకుంటే, అందులో 40 శాతం రెడ్లే కావడం గమనార్హం. దానితో పేరుకు రెడ్డిరాజ్యం అన్న ప్రచారం ఉన్నప్పటికీ, వాస్తవంలో మాత్రం తాము అనాథలుగా మిగిలిపోయామన్న ఆక్రోశం రెడ్లలో నాటుకు పోయింది.

మిగతా.. 3లో



# జగన్‌కి ఓటేస్తే ప్రజల ఆస్థి గోవిందా..

- జగన్ లాండ్ గ్రాబియింగ్ చట్టం రద్దుపై రెండో సంతకం
- జే బ్రాండ్లతో ప్రజల ప్రాణాలను హరిస్తున్న 'జగ్గుభాయ్'
- డ్రైవింగ్ తెలియక రివర్స్ పాలన చేస్తున్న డ్రైవర్ జగన్
- టిడిపి వెన్నుముక బీసీలకు తోడుగా నిలబడతాం
- చేనేత కార్మిక కుటుంబాలను ఆదుకుంటాం
- ఆయారాం, గయారాంలకు టిడిపిలో చోటు లేదు
- ప్రజల పొట్ట కొట్టి తన పొట్ట నింపుకునే దళారి జగన్
- చీరాల ప్రజాగళం సభలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు

చీరాల,మహానాడు:
చీరాల అంటే చరిత్ర కలిగిన ప్రాంతం. 1919లో చీరాల – పేరాల ఉద్యమంలో బ్రిటీష్ వాళ్లు మున్సిపాలిటీ చేసి పన్నులు బాధుడే బాదుడు చేశారు. ఇప్పుడు సైకో అదే విధంగా అదే పని చేస్తున్నారు. నాడు దుగ్గిరాల గోపాల కృష్ణయ్య నేతృత్వంలో పోరాటం చేశారు. ఈ పన్నులు తట్టుకోలేక ఊరుకే ఊరే ఖాళీ చేసి రాంనగర్ అనే ఊరునే నిర్మాణం చేసుకొని నిరసన తెలిపారు. అలాగే ఉద్యమం చేసిన వారసులు ఈ చీరాల ప్రజలు. ఎన్నికల ముందు అందరి దగ్గరకు వచ్చి ముద్దులు పెట్టాడు, నెత్తిన చెయ్యి పెట్టాడు, బుగ్గలు నిమిరాడు, తీరా అధికారంలోకి వచ్చాక పిడి గుద్దులు గుద్దాడు.

### బ్రిటిష్ వాళ్లను మించిన పన్నులు ఏపీలో

ఐదేళ్లల్లో అన్ని ధరలు పెరిగాయి, యువతకు ఉద్యోగాలు వచ్చాయా? ఈ ప్రజలు పడిన కష్టాలు చూస్తే బాధ కలుగుతుంది. టిడిపి ప్రభుత్వం ఏనాడు కరెంట్ పెంచలేదు. అదే జగన్ 9 సార్లు పెంచారు. ఒకప్పుడు రూ.200 ఉన్న కరెంట్ ధర ఇప్పుడు రూ.1000 పెరిగింది. ఇలాంటి పరిపాలన కావాలా? బ్రిటిష్ వాళ్లను మించి పన్నులు బాధుతున్నాడు. నిత్యావసర ధరలు, పెట్రోల్ డీజిల్ ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. బియ్యం, పప్పు, వంటనూనె, చెక్కర చేదయ్యింది.

మిగతా.. 2లో

## చంద్రబాబు ఎక్కడున్నా సింహం సింహమే



4 లో


## కేసీఆర్‌కు ఈసీ షాక్

ఎన్నికల ప్రచారంపై రెండురోజుల నిషేధం



8 లో

## భవిష్యత్‌లో మంగళగిరిని ఐటీ హబ్‌గా మారుస్తాం



5 లో

## ప్రజా ఆమోదయోగ్యంగా కూటమి మేనిఫెస్టో



6 లో

## జనసేన పోటీ చేయని స్థానాల్లో గాజు గ్లాసును ఫ్రీజ్ చేయాలి



8 లో



# వైసీపీని భూస్థాపితం చేసేందుకే పొత్తు

- బ్యాండేజి బబ్లూ.. యాక్టర్ జగన్, డైరక్టర్ భారతి, ప్రొడ్యూసర్ ఐప్యాక్
- రుషికొండకు గుండుకొట్టిన వ్యక్తి విజయసాయి రెడ్డి
- ఆయనకు అవకాశమిస్తే ఇంటిపై కప్పు కూడా ఎత్తుకెళ్తారు
- జగన్‌కు తెలిసింది దోచుకోవడం, దాచుకోవడం మాత్రమే
- విజనరీ, ప్రిజనరీకి మధ్య తేడాను రాష్ట్ర ప్రజలు గుర్తించాలి
- వంద రోజుల్లో యువత కోసం స్కిల్ డెవలప్ మెంట్ మళ్లీ తెస్తాం
- టిడిపి అభ్యర్థులను గెలిపిస్తే ట్రిపుల్ ఇంజన్ అభివృద్ధి
- నెల్లూరు యువగళం సభలో టిడిపి యువనేత నారా లోకేష్

నెల్లూరు,మహానాడు:
ఓట్లు చీలికతో ఎపి నష్టపోకూడదన్నదే మా లక్ష్యం. చంద్రబాబును అక్రమంగా జైలులో పెట్టినపుడు పవనన్న రాజమండ్రి వచ్చి కలిసి పోరాడదామని చెప్పారు. అభివృద్ధిని గాడిలో పెట్టడమే మా లక్ష్యం. సైకో సిఎంను తరిమికొడతాం, వైసిపిని భూస్థాపితం చేసేందుకే పొత్తు పెట్టుకున్నామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. నెల్లూరు విఆర్ సి మైదానంలో నిర్వహించిన యువగళం సభలో యువనేత మాట్లాడారు.

కార్యక్రమానికి హాట్ నెట్ సోషల్ మీడియా ఫౌండర్, విశాఖ, హైదరాబాద్‌లో 50కిపైగా స్టార్టప్ కంపెనీలు ఏర్పాటుచేసిన ఔత్సాహిక పారిశ్రామికవేత్త, ఫోర్బ్స్ 30లో స్థానం సంపాదించిన మోటివేషన్ స్పీకర్ ఫ్రెడ్రిక్ దేవరంపాటి కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. జగన్‌కు తెలిసింది దోచుకోవడం, దాచుకోవడం మాత్రమే. తండ్రి అధికారంలో ఉన్నపుడు భారతిసిమెంట్, సాక్షిసిమెంట్ అలాగే స్థాపించారు. సిఎం అయ్యాక మద్యం, ఇసుక గ్రావెల్ ద్వారా యథేచ్ఛగా దోచుకున్నారు. ఆయనకు స్టార్టప్

మిగతా.. 3లో



## హత్యా రాజకీయాలు చేసేవాళ్లు అవసరమా?

- అన్యాయం జరుగుతుంటే గుండె మండదా?
- హంతకులకు మళ్లీ పట్టం కడుతుంటే చూస్తూ కూర్చోవాలా?
- బద్వేల్ బహిరంగ సభలో పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలారెడ్డి

కడప జిల్లా బద్వేల్, మహానాడు:
హత్యా రాజకీయాలు చేసే వాళ్లు అవసరమా అని పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలారెడ్డి ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కడప జిల్లా బద్వేల్‌లో బుధవారం భారీ

మిగతా.. 2లో

## మార్ఫింగ్ వీడియోల నిందితులకు జైలు ఊచలే

- ఈ కేసులో మొదటి ముద్దాయి రేవంత్‌రెడ్డి
- ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తి లేదు...
- ఐదు నెలల్లో గాడిద గుడ్డు చేశావా...
- ఇటలీ పౌరుషానికి తెలంగాణ బీజేపీ పౌరుషమే సమాధానం
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యలు



హైదరాబాద్, మహానాడు:
వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ కల్పన, డివిజన్ అధ్యక్షులు, ఇతర నాయకులకు

మిగతా.. 3లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 02, మే 2024



| స్కీం | వైసీపీ ఇచ్చే ఏడాది లబ్ధి | టిడిపి ఇచ్చే ఏడాది లబ్ధి |
|---|---|---|
| రైతులకు | రైతు భరోసా - రూ.16,500/ - | అన్నదాత - రూ.20,000/- |
| కౌలు రైతులకు | రైతు భరోసా - రూ.16,500/ - | అన్నదాత - రూ.20,000/- |
| వృద్ధాప్య పెన్షన్లు | రూ.3500/- (2029లో) | రూ. 4000/- (2024 జూన్ నుంచే) |
| దివ్యంగుల పెన్షన్లు | రూ.3500/- (2029లో) | రూ. 6000/- (2024 జూన్ నుంచే) |
| పిల్లలు బడికి వెళ్తే (ఇద్దరు పిల్లలు) | అమ్మఒడి - రూ.17,000/- | తల్లికి వందనం - రూ.30,000/- |
| మహిళలకు | చేయూత - రూ.16,500 /- (45-60 ఏళ్ళ మధ్య) | మహాశక్తి - రూ.18,000/- (18-60 ఏళ్ళ మధ్య) |
| ఆర్టీసీ ప్రయాణం | లేవు | మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం |
| గ్యాస్ సిలిండర్లు | లేవు | దీపం - 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం |
| ఇళ్లు | ఒక్క ఇల్లు కట్టలేదు | 40 లక్షల ఇళ్ళ నిర్మాణం |
| పెళ్లి కానుకలు | రూ.50,000 /- | రూ. 1,00,000/- |
| వాలంటీర్ల జీతాలు | రూ.5,000 /- | రూ. 10,000/- |
| అన్న క్యాంటీన్లు | లేవు | రూ.15 కే మూడు పూటలా భోజనం |
| డీఎస్సీ | లేవు | మొదటి సంతకం డీఎస్సీ పైనే |

# హత్యా రాజకీయాలు చేసేవాళ్లు అవసరమా?

(మొదటిపేజీ తరువాయి..)

బహిరంగ సభలో ఆమె ప్రసంగించారు. ఎంపీ అవినాష్ రెడ్డి ఒక కిల్లర్.. కడప ఎంపీగా కడప స్టీల్ కోసం ఎప్పుడ్కైనా కొట్లాడాడా? బాబాయిని చంపిన హంతకుడు అని తెలిసి మళ్లీ సీట్ ఇచ్చారు. మళ్లీ చట్టసభలకు పంపాలని చూస్తు న్నారు. హత్యా రాజకీయాలు చేస్తున్నారు. సొంత చిన్నాన్నను చంపించిన వారికి సీటు ఇవ్వడం హత్యా రాజకీయాలు కావా? అని ప్రశ్నించారు. ఇలాంటి హత్యా రాజకీయాలు చేసే వాళ్లు అవసరమా? హంతకులను కాపాడే వాళ్లు అవసరమా? అని ప్రశ్నించారు. వివేకా హత్య కేసులో సీబీఐ అన్ని ఆధారాలు చూపినా అవినాష్ రెడ్డికి శిక్ష పడలేదు. అన్యాయం జరుగుతుంటే గుండె మండదా? న్యాయం జరగకపోతే ఆవేశం రాదా? హంతకులకు మళ్లీ పట్టం కడుతుంటే చూస్తూ ఊరుకోవాలా? న్యాయం కోసం వివేకా ఆత్మ ఘోషిస్తుందన్నారు.

### వైసీపీ అభ్యర్థి కబ్జా కోరట...

స్థానిక వైసీపీ అభ్యర్థి రబ్బర్ స్టాంప్ అంట. ఇక్కడ రాజ్యం ఆయనదేనట. మొత్తం కబ్జాలు.. గుట్టలు కూడా దోచేశాడని అంటున్నారు. రాష్ట్రం మొత్తం మాఫియా.. ల్యాండ్, లిక్కర్, శాండ్ మాఫియా. ఇదే బద్వేల్‌కు రూ.500 కోట్లు ఇస్తామని జగన్ చెప్పారు. ఒక్క రూపాయి ఇవ్వలేదు. సోమశిల ఎత్తిపోతల పథకం ద్వారా 40 వేల ఎకరాలకు సాగునీరు ఇస్తామన్నారు...ఇవ్వలేదు. బ్రహ్మం సాగర్ ద్వారా తాగునీటి సమస్య లేకుండా చూస్తాం అన్నారు..నెరవేరలేదు. ఇచ్చిన హామీలు నెరవేర్చని వీళ్లు మనకు అవసరమా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలో వస్తేనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుంది. ఎంపీగా గెలిస్తే కేంద్ర మంత్రి అవుతా. రాష్ట్ర సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.

# జగన్‌కి ఓటేస్తే ప్రజల ఆస్థి గోవిందా..

(మొదటిపేజీ తరువాయి..)

### జే 'జగ్గుభాయ్' బ్రాండ్లతో ప్రజల ప్రాణాలతో చెలగాటం

జగన్ ఒక దళారి, ప్రజల పొట్ట కొట్టాలో తెలిసిన వ్యక్తి. ప్రజల బలహీనతను సొమ్ము చేసుకున్నాడు. క్వార్టర్ రూ.65 ఉన్న మద్యం ధర నేడు రూ.200 పెరిగింది. తోపుడు బండ్లలోను ఆన్ లైన్లు ఉంటే మద్యం షాపులో ఆన్ లైన్ ఉందా? మ్యానిఫాక్చర్, హెూల్ సేల్, రిటైల్ మనుషులందరూ జగన్ వాళ్లే. పేద వాళ్ల రక్తం తాగుతున్నారు. దేశంలో ఎక్కడా లేని బ్రాండ్లు ఏపీలోనే ఉన్నాయి. అదే జే బ్రాండ్ అంటే జగ్గు భాయ్ బ్రాండ్లు తెచ్చారు. నాశిరకం మద్యంతో 30వేల మంది ఆడబిడ్డల తాళిబొట్లు తెచ్చారు.

### ప్రజావేదిక కూల్చివేతతో పాలన మొదలు పెట్టిన విధ్వంసకారి జగన్

ఒకప్పుడు ఇసుక ఉచితంగా దొరికేది. ఇప్పుడు ట్రాక్టర్ ఇసుక రూ.5000 పెంచేశారు. 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులకు పని లేకుండా ఆత్మహత్యలు చేసుకున్నారు, రోడ్లు పాలయ్యారు. కానీ జగన్‌కి ఏమాత్రం లెక్కలేనితనం వచ్చేసింది. బెదిరించి భయభ్రాంతులకు గురి చేసి ఈ రాజ్యాన్ని నియంతలా పాలించాలనుకున్నారు. జగన్ అహంకారి, సైకోకి తోడు విధ్వంసమే అలవాటు. ఏ ముఖ్యమంత్రి అయినా మంచి సాంప్రదాయంతో పాలన చేశారు.



కానీ జగన్ మాత్రం ప్రజావేదిక కూల్చివేసి పాలన మొదలుపెట్టాడు. నేరాలు, ఘోరాలు చేయడం ఈయనకు అలవాటు. పోలీస్ వ్యవస్థను అడ్డం పెట్టుకొని అణచివేసే కుట్రకు తీశారు. దీనికి తోడు బందిపోట్లకు మించిన దోపిడీ. ఇసుక, మైనింగ్, లిక్కర్, లాండ్ మాఫియాల రాజ్యం. ఎక్కడ చూసిన ప్రైవేట్ ఆర్మీ, మరొక వైపు పోలీసుల వత్తాసు. నిన్నటి వరకు సెటిల్ మెంట్లు జరిగాయి.

### డ్రైవింగ్ తెలియక రివర్స్ పాలన చేస్తున్న డ్రైవర్ జగన్

ఈ దుర్మార్గులను తుదముట్టించి ప్రజాస్వామ్యం నిర్మాణం చేసే బాధ్యత కూటమిది. పరిపాలన తెలిసిన వాడు ఒక పద్దతి ప్రకారం సంక్షేమానికి తోడు అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ఉంటుంది. కాని ఈ ముఖ్యమంత్రికి పరిపాలన చేతగాని దద్దమ్మ. డ్రైవర్ కి డ్రైవింగ్ తెలియకపోతే రివర్స్ గేర్ లో వెనక్కి వెళ్లినట్లు రాష్ట్రం రివర్స్ పాలన జరుగుతుంది. ఏ శాఖ అయినా పని చేస్తుందా? స్కూళ్లకు రంగులు కొడితే పిల్లలకు చదువు వస్తుందా?

ఒక టీచర్‌ని నియమించలేదు? టీచర్లను బ్రాందీ షాపుల దగ్గర కాపలా పెట్టాడు. విద్య విలువ తెలియని వ్యక్తి గురువును కూడా అవమానించారు. రూ.13 లక్షల కోట్లు అప్పు తెచ్చారు. ఆదాయం లేదు. జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. అందుకే మేనిఫెస్టోపై చేతులు ఎత్తేశాడు. సంపద సృష్టిస్తే ఆదాయం వస్తుంది. నాడు నేను చేసిన అభివృద్ధిని అడ్డం పెట్టుకొని అప్పులు తెచ్చారు. ఇప్పుడు అప్పులు తెచ్చే పరిస్థితి లేదు.

### రాజధాని పేరు చెప్పలేని దౌర్భాగ్యం తెలుగు జాతిది

జగన్ రూ.10 ఇచ్చి రూ.100 దోచేసుకుంటే ప్రజల జీవితాల్లో మార్పు వస్తుందా? ఎన్నికల మేనిఫెస్టో అధిరి పోయేలా ఇచ్చాం. అందరూ ఒకసారి చదవండి. అభివృద్ధి, సంక్షేమాలను ముందుకు తీసుకువెళ్లే సత్తా ఉన్న కూటమి. 2047కి దేశం ప్రపంచంలో అగ్రస్థానంలో ఉండాలని వికసిత్ భారత్ అనే కార్యక్రమంలో ఒక విజన్ తయారు చేశారు. నాడు గతంలో 2020 విజన్ తయారు చేశాను. నాడు నేను అనుకున్న పనులన్ని హైదరాబాద్‌లో నెరవేరాయి. నేడు ఆ ప్రాంతం తెలంగాణకు ఉండిపోయింది.

హైటెక్ సిటీ, ఔటర్ రింగ్ రోడ్డు, ఇంటర్ నేషనల్ ఎయిర్ పోర్టు నిర్మిస్తే తరువాత రాజశేఖర్ రెడ్డి ఏది కూల్చేయలేదు. కాని జగన్ ప్రజావేదిక కూల్చి అమరావతిని నాశనం చేశారు. అమరావతి పూర్తి అయ్యి ఉండి ఉంటే నేరుగా అక్కడకు వెళ్లి పనులు చక్కబెట్టుకోవచ్చు. సంక్షేమాన్ని పెంచే ఆదాయానికి అమరావతి సెంటర్ గా ఉండేది. చీరాల, బాపట్లలో పనుల కోసం హైదారబాద్, చైన్నైకి వెళ్లే దుస్తితి ఇప్పటికి ఉంది.

రాజధాని పేరు చెప్పలేని దౌర్భాగ్యం తెలుగు జాతికి ఉంది. కృష్ణా డెల్టాలో నీళ్లు రాకపోతే పోలవరం ఆలస్యం అవుతుందని పట్టిసీమ ప్రాజెక్టును పూర్తి చేసి ఆ నీళ్లు కృష్ణా డెల్టాకి ఇచ్చి ఒక నెల కంటే ముందు ఖరీఫ్ వేసేలా చేశాను. పట్టిసీమను నేను నిర్మించానన్న ద్వేషంతో నీళ్లు ఉపయోగించుకోలేని దుర్మార్గుడు జగన్. అదే జగన్ చేసిన తప్పుడు పనులను సరి చేస్తాను కాని అతనిలా విధ్వంసం చేయను.

### ఆడబిడ్డలకు పుట్టిల్లు తెలుగుదేశం పార్టీ

ఏ పని చేసినా ప్రజలకు ఉపయోగపడాలి. మే 13 ఎప్పుడెప్పుడు వస్తుందా? కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలందరూ కసి మీద ఉన్నారు. స్వేచ్ఛగా ఆలోచించి భవిష్యత్ ఓటు వేయండి. అగ్రవర్ణాల్లో ఉండే పేదవాళ్లకు రిజర్వేషన్లు లేవని బాధపడేవారు. మొదటిసారిగా అగ్రవర్ణ పిల్లలకు 10 శాతం ఉద్యోగాలు రిజర్వ్ చేశాం. ఏ వర్గంలో ఎక్కవ మందిలో వారికి ఎక్కువ వస్తాయి. టిడిపి ఆడబిడ్డలకు పుట్టిల్లు. ఆడబిడ్డలకు ఆస్థిలో సమాన హక్కు, విద్యకు ప్రాధాన్యం ఇచ్చింది ఎన్టీఆర్. డ్వాక్రా సంఘాలను పెట్టింది కూడా టిడిపినే.

దీపంతో వంట గ్యాస్ సిలెండర్లు ఇచ్చాం. మరుగు దొడ్లు కట్టించాం. పసుపు కుంకుమ కింద రూ.10వేల కోట్లు ఇచ్చాం. డ్వాక్రా సంఘాల రుణాలు కొంత వరకు మాఫీ చేశాం. అదే విధంగా ఇప్పుడు ప్రతి ఆడబిడ్డ 19 సంవత్సరాల పైబడిన వారికి నెలకు రూ.1,500 ఇస్తాం. సంవత్సారానికి రూ.18 వేలు, ఐదేళ్లల్లో రూ.90వేలు ఆడబిడ్డల ఖాతాలో వేస్తాం. ఇంట్లో ఎంత మంది ఉంటే అందరకి ఇస్తాం. తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలుంటే అందరికి రూ.15వేలు ఇస్తాం. ముగ్గురుంటే రూ.45వేలు, నలుగురుంటే రూ.60వేలు ఇస్తాం.

వివక్షత, కటింగ్‌లు లేకుండా అందరికి ఇచ్చే బాధ్యత మాది. దీపం పథకం కింద 3 గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇస్తాం. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తాం. చేప ఇవ్వడం కాదు చేప పట్టుకొనే విధంగా నేర్పించి ఆడబిడ్డలు ఆర్థికంగా పైకి తెచ్చే బాధ్యత తీసుకున్నాం. అందుకే ఆడబిడ్డలను శక్తివంతమైన ఆడబిడ్డలుగా, గౌరవం బ్రతికి విధంగా తయార చేసే బాధ్యత మాది.

### భూ చట్టాన్ని తెచ్చినందుకు ప్రజలందరికి జగన్ క్షమాపణలు చెప్పాలి

జాబు రావాలంటే బాబు రావాలి. మేము రావాలంటే కూటమికి ఓటు వేయాలి. సైకోని ఇంటికి పంపించాలని అందరిలో కసి ఉంది. ఎండ ఉందని ఏమారితే కొంపలు కూలిపోతాయి. మొన్నటి వరకు బలవంతంగా సెటిల్ మెంట్లు చేసి ఆస్తులు రాసుకున్నారు. ఇప్పుడు కొత్తగా జగన్ ల్యాండ్ గ్రాబియింగ్ యాక్ట్ తీసుకువచ్చారు. మీరు ఓటు వేస్తే మీ ఆస్థి గోవిందా గోవిందా. ఇంతకుముందు మీ ఆస్థి లాక్కోవడానికి బెదిరించేవాళ్లు ఇప్పుడు ఆ పని లేదా రికార్డు మార్పించేస్తారు. మీ భూమి పైన సైకో ఫోటో.

మీకు జగన్ తాత భూమి ఇచ్చాడా? రేపటి నుంచి మీ భూమి మీ భూమి కాదు మనందరం ఆయన బానిసలం ఉండాల్సి వస్తుంది. భూ యాజమాన్య చట్టాన్ని ఎందుకు రద్దు చేయడం లేదు. మేం అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంతకం డీఎస్సీ తరువాత జగన్ లాండ్ గ్రాబింగ్ చట్టం రద్దుపై సంతకం చేస్తాం. ఎన్నికల వచ్చాయి కాబట్టి ఇప్పుడు జగన్ ఏం చేయలేడు కనీసం ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. ఎన్నో ఏళ్లుగా సెంట్ కోసం ఊళ్లల్లో గొడవలు పడతాం. అలాంటిది ఎకరాలకు ఎకరాలు మాయం అవుతు న్నాయి. ఒంటిమిట్టలో రికార్డులు తారుమారు చేస్తే కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. అత్యంత దురాసకి మొత్తం బలైపోయే పరిస్థితికి వచ్చారు.

### ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా

యువతకు ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత మాది సంవత్సరానికి 4 లక్షల ఉద్యోగాలు చొప్పున ఐదేళ్లల్లో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. ఫిష్ మార్కెట్‌లో ఉద్యోగాలు కాదు పెద్ద పెద్ద కంపెనీల్లో, ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తాం. స్కిల్ సెంటర్లు పెట్టి మీకు స్కిల్ నేర్పించి ఉద్యోగాలు ఇస్తాం. చీరాలలో ఐటీ టవర్ కడతాం. చిన్న మద్య తరహా పరిశ్రమలకు రూ.10 లక్షల వరకు సబ్సిడీ ఇస్తాం. సామాజిక పింఛన్లు అన్ని పెంచుతాం. బీసీలకు డిక్లరేషన్ తీసుకువచ్చాం. బీసీలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తాం. పింఛన్ తెచ్చింది, పెంచింది టిడిపి.



రూ.4వేల పింఛన్ పెంచింది ఏప్రిల్ నుంచి ఇస్తాం. జగన్ 2028కి రూ.250, 2029కి రూ.250 పెంచానని అంటు న్నారు. కాని మేం ఏప్రిల్ నుంచే పెంచుతాం. అంటే జులైలో రూ.7ఇస్తాం. దివ్యాంగులకు రూ.6వేలు ఇస్తాం. పూర్తి కాళ్లు, చేతులు లేని వాళ్లకు రూ.15వేలు ఇస్తాం. కిడ్నీ, తలసేమియాతో బాధపడే వారికి రూ.10వేలు ఇస్తాం. చంద్రబీమా ద్వారా సహజ మరణానికి రూ.5 లక్షలు, ప్రమాదశాత్తు చనిపోతే రూ.10 లక్షలు ఇస్తాం. ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా ఇస్తాం. వీటితో కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవచ్చు. డిజిటల్ హెల్త్ కార్డులు ఇస్తాం. బీసీ. షుగర్ ఉంటే ఉచిత మందుల సరఫరా చేస్తాం.

### టిడిపికి వెన్నుమొక, కంచుకోట బీసీలు

బీసీ డిక్లరేషన్, జయహెూ బీసీ పెట్టాం. రూ.1.50 కోట్లు



బడ్జెట్ పెడతాం. సంవత్సరానికి రూ.30వేల కోట్లు, 50 ఏళ్లకే పింఛన్ ఇస్తాం. రూ.5 వేల కోట్లు ఆదరణ కింద ఆదునిక పని ముట్లు, రూ.10వేల కోట్లతో ఉపాధి కల్పిస్తాం. చేనేత కార్మికులకు పవర్ లూం ఉంటే 500 యూనిట్ల కరెంట్ ఉచితంగా ఇస్తాం. హ్యాండ్ లూమ్ 200 యూనిట్లు కరెంట్ ఉచితంగా ఇస్తాం. ప్రతి చేనేత కుటుంబానికి రూ.24వేలు ఆర్థిక సాయం అందిస్తాం. జీఎస్టీ కట్టాల్సిన అవసరం లేదు. స్వర్ణ కారుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ పెడతాం.

మత్స్యకారులకు వేటకు వెళ్లని సమయంలో రూ.20వేలు సంవత్సరానికి ఇస్తాం. 217 జీవోను రద్దు చేస్తాం. నాయి బ్రాహ్మణులకు దేవాలయాల్లో పని చేస్తే రూ.20వేలు గౌరవ వేతనం ఇస్తాం, 200 యూనిట్లు కరెంట్ ఉచితంగా ఇస్తాం. యాదవులకు అనేక పథకాలకు అందిస్తాం. పాడి రైతులకు దాణా, మందులు కొనుగోలు, గోకులాలు ఏర్పాటు చేస్తాం, మేతకు డబ్బులిస్తాం. అన్న క్యాంటీన్ తీసుకువస్తాం. మద్యాన్ని నియంత్రిస్తాం. విద్యుత్ చార్జీలు కంట్రోల్ చేస్తాం. 100 రోజుల్లో గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కు పాదం మోపుతాం. ఆక్వా రైతులకు రూ.1.50 కరెంట్ ఇప్పిస్తాం. ఉచిత ఇసుక విధానం తెస్తాం. రైతన్నకు అన్నదాత కింద రూ.20వేలు ఇస్తాం.

### సంపద సృష్టించి పెంచిన ఆదాయాన్ని పేదవాళ్లకు పంచుతాం

నియోజకవర్గంలో 2019లో టిడిపిపై అభిమానంతో ఏకపక్షంగా ఓట్లేసి గెలిపించారు. కాని అతను ఎక్కడున్నాడు? పనుల కోసం కక్కుర్తి పడే వాళ్లు రాజకీయాలకు అవసరమా?




గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, పరుచూరి సాంబశివరావులకు ఇబ్బందులు ఉండవా? వాళ్లు అడ్డదారులు తొక్కలేదు. కాని ఇక్కడ గెలిచి అడ్డదారులు తొక్కుతున్నారు. అటువంటి మోసం చేసే వ్యక్తులకు గుణపాఠం చెప్పాలి. ఆయారాం, గయారాంలు మనకు అవసరం లేదు. నిక్కచ్చిగా నష్టాన్ని, కష్టాన్ని తట్టుకున్న వాళ్లనే ప్రోత్సహిస్తాం కాని వెళ్లిపోయిన వ్యక్తులు మళ్లీ పార్టీలోకి వస్తే చేర్చుకోం.

### చీరాల నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

ప్రతి గ్రామానికి తాగు నీటి సమస్య పరిష్కరిస్తాం. కుళాయి ద్వారా సురక్షిత మంచి నీరు ఇస్తాం. పంట కాలవలు రిపేర్ చేయలేని వ్యక్తి మూడు రాజధానులు కడతారంటా? తోటవారి ఎత్తిపోతల పథకానికి కృష్ణ నీరు అందిస్తాం.వ్యాపారస్థులను అన్ని విధాలుగా ఆదుకుంటాం. వైకుంఠపురం రైల్వే బ్రిడ్జ్, పేరాల రైల్వే బ్రిడ్జ్ నిర్మిస్తాం. చేనేతలను ప్రోత్సహిస్తాం. టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం. సముద్రమే పొంగి ఇక్కడకు వచ్చిందా అన్న సందేహం కలుగుతుంది. మే 13న తిరుగుబాటుగా తయారయ్యి వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించి బంగాళఖాతంలో కలిపేసి మన భవిష్యత్ ని మళ్లీ ముందుకు తీసుకుపోవాలి.



ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా రాప్తాడు నియోజకవర్గం & మండలం, చాపల్ల గ్రామంలో జనసేన, బీజేపీ, టీడీపీ నాయకులతో కలిసి పర్యటించిన పరిటాల సునీతమ్మ



## మార్ఫింగ్ వీడియోల నిందితులకు జైలు ఊచలే

(మొదటిపేజీ తరువాయి..)

బుధవారం బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత వారం రోజుల నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్న తీరు ఆందోళనకరంగా ఉందన్నారు. పూర్తిగా అహంకారపూరితంగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజస్వరూపాన్ని తెలంగాణ ప్రజలు తెలుసుకుంటున్నారు. ఎన్నికల వేళ తలపై గాడిదగుడ్డు పెట్టుకుని ఊరేగుతున్నాడు. గాడిద గుడ్లు తలపై పెట్టుకుని 5 నెలల పాలనలో తాను ప్రజలకిచ్చేది ఇదేనంటూ ప్రజలకు వివరిస్తున్నాడని ఎద్దేవా చేశారు. గాడిద గుడ్డు తప్ప తెలంగాణ ప్రజలకు చెప్పాల్సింది ఏమీలేదని చెబుతున్నాడని, ఆరు గ్యారంటీలను గాలికొదిలే ఈరోజు తన కాళ్లకింద భూమి కదిలి పోతుంటే ఏమీచేయలేని స్థితిలో రాజ్యాంగం మారుస్తారంటూ దుష్ప్రచారం చేశారు. అమిత్ షా వీడియో మార్ఫింగ్ చేశారు. గుజరాత్ పెత్తనానికి.. తెలంగాణ పౌరుషానికి పోటీ అంటూ రేవంత్ రెడ్డి మాట్లాడుతు న్నాడని ధ్వజమెత్తారు. మీ ఇటలీ పౌరుషానికి, అవినీతి పౌరుషానికి వ్యతిరేకంగా తెలంగాణ బీజేపీ పౌరుషం చాలు.. గుజరాత్ దాకా వెళ్లాల్సిన అవసరం లేదని కౌంటర్ ఇచ్చారు. మార్ఫింగ్ వీడియోల పూర్తి బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రిదే. ఈ విషయంలో మొదటి ముద్దాయి రేవంతే. మార్ఫింగ్ వీడియోలు సృష్టించిన వారిలో ఎవరు న్నా వదిలిపెట్టే ప్రసక్తేలేదు. అందులో ఏ వ్యక్తి ప్రమేయమున్నా జైలు ఊచలు లెక్కపెట్టక తప్పదని హెచ్చరించా రు. టెలిఫోన్ ట్యాపింగ్‌తో పాటు హోంమంత్రి వీడియో మార్ఫింగ్ అంశాలు రెండు నేరమేనన్నారు.

రిజర్వేషన్లు రద్దు చేస్తారని కాంగ్రెస్ అబద్ధాలు చెబుతుంటే హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం చేస్తారని బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోంది. ఈ రెండు పార్టీలు ఒకటేనని ప్రజలు తెలుసుకున్నారన్నారు.

# జగన్‌కు రెడ్ల ఝలక్!

(మొదటిపేజీ తరువాయి..)

నిజానికి కొన్ని దశాబ్దాల నుంచి గ్రామాలు, మండలాల్లో రెడ్ల పెత్తనమే ఎక్కువ. ఇతర కులాలతో కలిసిపోయే తత్వం రెడ్లలో ఎక్కువ. అది మిగిలిన అగ్రకులాల్లో కనిపించదు. అందరినీ అక్కా-బావ-బాబాయ్ అని పిలిచే రెడ్లంటే మిగిలిన కులాలకూ ఎనలేని అభిమానం.

గ్రామాల్లో ప్రజలు తమకు ఏ చిన్న సమస్య వచ్చినా.. వారు ఏ పార్టీకి చెందినవారయినప్పటికీ, గ్రామంలోని రెడ్డిగారి ఇంటికే వెళ్లేవారు. వారు కూడా పట్టణాల్లో తమ పలుకుబడి ఉపయోగించి ఆ పనులు చేసేవారు. చాలా సందర్భాల్లో సొంత డబ్బులు కూడా ఖర్చుపెట్టుకుని, గ్రామాలపై తమ పట్టు నిలబెట్టుకునే వారు. సహజంగా రెడ్లను పొగిడితే పొంగిపోతారని, ప్రతిష్ఠ కోసం ఏమైనా చేస్తారన్న పేరుంది.

అయితే జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత, రెడ్లకు గ్రామాల్లో ఆ పలుకుబడి పోయింది. గౌరవం పోయింది. నమస్కారం పెట్టే దిక్కులేదు. ఇక మునుపటిలా ఇళ్లకు వచ్చేవారెవరూ లేరు. కారణం జగన్ తీసుకువచ్చిన వాలంటీరు వ్యవస్థ. ప్రతి 50 ఇళ్లకు ఒక వాలంటీరును నియమించడంతో, ప్రజలెవరూ రెడ్ల దగ్గరకు వెళ్లడం మానేశారు. అన్ని పనులూ వాలంటీర్లే చేస్తుండటంతో, గ్రామాలు-పట్టణాల్లో రెడ్ల పెత్తనం పూర్తిగా పోయింది. దానితో రెడ్లు కొన్ని దశాబ్దాలుగా రాజకీయంగా కాపాడుకుంటూ వస్తున్న ఆధిపత్యం-గౌవరానికి గండిపడింది.

ఇది రెడ్డి సర్పంచులు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు, కార్పొరేటర్ల ఆత్మాభిమానం దెబ్బతినేందుకు కారణమయింది. ఎన్టీఆర్-చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు కూడా తమ గౌరవానికి భంగం కాలేదని రెడ్లు బహిరంగంగానే చెబుతున్నారు. కానీ 'తమ రెడ్డి' అనుకున్న జగన్ పాలనలోనే, తమ రాజకీయ జీవితం సమాధి అవుతుందని కలలో కూడా అనుకోలేదని, రెడ్లు బాహాటంగానే చెబుతున్నారు. టీడీపీ హయాంలోనే తమకు విలువ-గౌరవం ఉండేదని, కానీ జగన్ వచ్చిన తర్వాత, గ్రామాల్లో రెడ్లకు విలువ లేకుండా చేశారన్న ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది.

దీనిని గ్రిహ ంచిన రెడ్డి సంఘం నేతలు రంగంలోకి దిగి, వైసీపీపై రెడ్ల వ్యతిరేకతను తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాలు బెడిసికొడుతున్నాయి. రెండురోజుల క్రితం విశాఖలో ఒక రెడ్డిసంఘ అధ్యక్షుడు నిర్వహించిన రెడ్ల ఆత్మీయ సమావేశంలో, ఆయనపై రెడ్లు సామూహికంగా విరుచుకుపడ్డారట. జగన్ వచ్చి తమను రాజకీయంగా నాశనం చేశారని, బిల్లులు చెల్లించకపోవడంతో అప్పులు పాలయ్యామని సామూహిక దాడి చేశారట.

జగన్ చుట్టూ ఉన్న విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, వైవి సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి, మిథున్‌రెడ్డి, పారిశ్రామికవేత్తలు, ఇతర పెద్ద రెడ్లే లాభపడ్డారు తప్ప, కిందిస్థాయిలో ఉన్న రెడ్లకు ఏం చేశారని ప్రశ్నల వర్షం కురిపించారట. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ఓట్లు వేసేది లేదని ఖరాఖండీగా చెప్పడంతో, నోరెళ్లబెట్టడం రెడ్డి సంఘ అధ్యక్షుడి వంతయిందట.

నిజానికి పల్నాడు జిల్లా మాచర్ల నుంచి నెల్లూరు వరకూ రెడ్లు 60 శాతం మంది వైసీపీ ప్రభుత్వంపై ఆగ్రహం-అసంతృప్తితో ఉన్నారట. ఇక రాయలసీమలో వర్గ రాజకీయాల నేపథ్యంలో రెడ్లు, వైసీపీ-టీడీపీ వర్గాలుగా చీలిపోయారట. అయినప్పటికీ వైసీపీ వైపే కొంత మొగ్గ చూపుతున్నట్లు తెలుస్తోంది. అయితే గత ఎన్నికల మాదిరిగా గ్రామంలో తమ పలుకుబడి వినియోగించి వైసీపీకి ఓట్లు వేయించే పరిస్థితి మాత్రం లేదు. తమ ఓటు తాము వేసుకుని, ఇళ్లలో కూర్చోవాలన్న నిర్ణయానికి వచ్చినట్లు చెబుతున్నారు.

'మాకు జగన్ ఏం చేయకపోయినా, కులాభిమానంతో వైసీపీకి మా ఓటు వేసి ఇంట్లో కూర్చుంటాం. గతంలో మాదిరిగా జేబు గుల్ల చేసుకుని, ఊళ్లో తిరిగి ఓట్లు వేయించే ప్రసక్తే లేదు. జగన్ మమ్మల్ని పనికిరానివాళ్లుగా భావించి వాలంటీర్లను పెట్టారు కదా? వాళ్లతోనే ఓట్లు వేయించుకోమనండి. మేమైతే అప్పటిలా భుజానేసుకుని పనిచేయం. ఒకసారి ఓడిపోతే మా విలువ ఏమిటన్నది జగన్‌కు తెలుస్తుంది" అని మాచర్లకు చెందిన ఓ వైసీపీ కీలక నేత వ్యాఖ్యానించారు.

ప్రధానంగా...తమను పక్కనపెట్టి నేరుగా ఓటర్లతో సంబంధం పెట్టుకునేందుకే, జగన్ వాలంటీరు వ్యవస్థను తెచ్చారన్న ఆగ్రహం, రెడ్డి సామాజికవర్గంలో బలంగా నాటుకు పోయింది. 'ఏమీ చేయకపోయినా రెడ్లు కులాభిమానంతో చచ్చినట్లు తన పార్టీకే ఓటు వేస్తారని జగన్ భావిస్తున్నట్లున్నారు. అందుకే మమ్మల్ని పక్కన పెట్టి, మిగిలిన కులాలను అందలమెక్కస్తున్నారు. మైనారిటీలు ఓట్లు వేస్తే చాలను కుంటున్నారు. మేం కూడా గతంలో లెక్క అంత పిచ్చిగా ఏమీ లేం. అన్నీ గమనిస్తున్నాం. ఈసారి వైసీపీ గెలుపు కోసం పనిచేసే ప్రసక్తే లేదు. టీడీపీకి ఓటు వేయలేం కాబట్టి మా ఒక్క ఓటు వైసీపీకి వేసి ఇంట్లో కూర్చుంటాం. అదీకాకపోతే కాంగ్రెస్‌కు వేస్తాం" అని మార్కాపురం నియోజకవర్గానికి చెందిన ఓ రెడ్డినేత స్పష్టం చేశారు.

ఇదిలాఉండగా.. రాయలసీమలో వైసీపీ-టీడీపీకి ఓటు వేయటం ఇష్టంలేని రెడ్లు, ఈసారి కాంగ్రెస్‌కు వేయాలని నిర్ణయించుకున్నట్లు, రెడ్డి సామాజికవర్గంలో చర్చ జరుగుతోంది. ప్రధానంగా కడప-కర్నూలు-నెల్లూరు జిల్లాల్లో ఇలాంటి భావన ఉన్నట్లు తెలుస్తోంది. అదే నిజమైతే సీమలో కూడా, రెడ్ల ఓట్లపై వైసీపీ ఆశలు వదులుకోవాల్సిందేనని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

## వైసీపీని భూస్థాపితం చేసేందుకే పొత్తు

(మొదటిపేజీ తరువాయి..)

అంటే అర్థం తెలియదు. ఆయనకు ఎంటర్ ప్రెన్యూర్ షిప్ అంటే తెలియదు. దానివల్ల చాలా నష్టపోయాం.

నెట్ ఫ్లిక్స్‌లో కొత్త షో వచ్చింది, దానిపేరు బ్యాండేజి బబ్లూ, యాక్టర్ జగన్, డైరక్టర్ భారతి, ప్రొడ్యూసర్ ఐప్యాక్, ఇప్పటికే ఆ నాటకానికి భాస్కర్ అవార్డు వచ్చింది, గులకరాయి స్పెషల్ ఎఫెక్ట్ చూశాం. ప్రిజనరీ, విజనరీ మధ్య తేడా ను రాష్ట్ర ప్రజలు తెలుసుకోవాలి. చంద్రబాబు విజనరీ. ఎపి విభజన ఎలా జరిగిందో మీకుతెలుసు.

2014లో కట్టుబట్టలతో బయటకు వచ్చిన పరిస్థితుల్లో సచివాలయం, అసెంబ్లీ హైదరాబాద్ లో ఉండగా, చంద్రబాబు అమరావతి రాజధాని బిల్లు పెట్టారు. ఆ తర్వాత కియా, అపోలో, షామీ ఫోన్లు, టిసిఎల్, మెట్రో బోగీలు తయారుచేసే పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చాయి. 16లక్షలకోట్ల పెట్టుబడులు, 35లక్షల ఉద్యోగాలు కల్పించేలా ఒప్పందం చేసుకున్నాం. 5ఏళ్లలో 40వేల పరిశ్రమలు, 6లక్షల ఉద్యోగాలు కల్పించామని అసెంబ్లీలో గౌతం రెడ్డి స్వయంగా చెప్పారు.

### జగన్మోహన్ రెడ్డి ఓ ప్రిజనరీ... అన్నింటా విధ్వంసమే

జగన్మోహన్ రెడ్డి ఓ ప్రిజనరీ. ఆయన హయాంలో గంజాయి, బూమ్ బూమ్, త్రీ క్యాపిటల్, 9 హార్స్, కోడికత్తి, స్పెషల్ గులకరాయి మేడిన్ ఆంధ్రగా మార్చారు. అడుగడుగునా కంపెనీలను ఇబ్బంది పెట్టారు. సోలార్ ఎనర్జీ పిపిఎలు రద్దుచేశారు. అమర్ రాజాను పక్కరాష్ట్రానికి పంపేశారు. లులూనువిశాఖకు తెస్తే తెలంగాణాకు పంపారు. రిలయన్స్ , హెచ్ బిసిని పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. రాజకీయ లబ్ధికోసం వృద్ధులకు పెన్షన్ ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారు.

వాలంటీర్లను రాజకీయాలకు వాడటంతో పక్కనబెట్టారు. ప్రభుత్వ సిబ్బందితో ఇవ్వాలని మేం చెప్పాం. వారు నియమించిన సిఎస్ ఉండటం వల్లే సకాలంలో రాలేదు. నెలలో ప్రజాప్రభుత్వం వచ్చాక వాలంటీర్లతో ఇళ్లవద్దకే పెన్షన్ ఇస్తాం. జగన్ ప్రభుత్వం విద్యార్థులకు పీజీ ఫీ రీఎంబర్స్ మెంట్, విదేశీ విద్య రద్దుచేసింది, మేం రాగానే అవి రెండు మళ్లీ పునరుద్ధరిస్తాం. మెడికల్ కాలేజిలో మెడికల్ సీట్లు అమ్మకానికి పెట్టింది. మేం వచ్చాక వైద్యకళాశాలల్లో ఫ్రీ సీట్లు పెంచుతాం.

### వాలంటీర్ ఉద్యోగం కావాలా? ఐటి ఉద్యోగం కావాలా?

రాష్ట్రంలో యువత ఆలోచించాలి. 5వేలు ఇచ్చే వాలంటీర్ కావాలా? 50వేలు వచ్చే ఐటి ఉద్యోగం కావాలా? అనంతపురంలో పాదయాత్ర చేసేటపుడు ఒక చెల్లి కలిసింది. కియాలో ఉద్యోగం చేస్తూ నెలకు 30వేలు సంపాదిస్తున్నానని చెప్పింది. గతంలో హౌస్ వైఫ్ ని, ఇప్పుడు ఇల్లు నేనే నడుపుతున్నానని చెప్పింది. ఇప్పుడు ఆమె ఏటా 3.5లక్షల జీతం అందుకుంటోంది. ప్రజాప్రభుత్వం వచ్చాక యువత అధునాతన ప్రాజెక్టులతో వస్తే ప్రభుత్వరంగంలో వారి టెక్నాలజీ ఉపయోగించుకుంటాం. నేను స్టాన్ ఫోర్డ్‌లో క్రమశిక్షణ నేర్చుకున్నా. ఎగ్జామ్స్ కు ఇన్విజిలేటర్లు ఉండరు. తప్పుచేయకూడదు, తప్పును క్షమించరాదు. 80మందిలో ఒక్కరు కూడా ఎగ్జామ్స్ సమయంలో అటూఇటూ చూసేవారు కాదు. జీవితంలో పట్టుదల, క్రమశిక్షణ అవసరం, అప్పుడే అనుకున్నది సాధిస్తాం.

### జోడెడ్ల బండిలా అభివృద్ధి, సంక్షేమం ముందుకు సాగాలి

అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల బండిలా సాగాలి. సిఎం ప్రతి సారీ బటన్ నొక్కినా అంటున్నారు. బటన్ నొక్కేందుకు అప్పులు చేశారు. కరెంటు చార్జీలు 9సార్లు, ఆర్టీసి చార్జీలు 3సార్లు, ఇంటిపన్ను, చెత్తపన్ను, క్వార్టర్ బాటిల్ ధరలు పెంచారు. బటన్ నొక్కడమే సిఎం బాధ్యత కాదు. ముఖ్యమంత్రికి విజన్ ఉండాలి. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలి. సమాంతరంగా సంక్షేమం కూడా చేయాలి. అప్పులు చేసి సంక్షేమం చేస్తే శ్రీలంక మాదిరి అవుతుంది. 12లక్షల కోట్లు అప్పుచేశారు. ఆ అప్పు కట్టాల్సిన బాధ్యత రాష్ట్రప్రజలదే. మా మొదటి హామీ 20లక్షల ఉద్యోగాలు. 8లక్షల ఉద్యోగాలతో రాష్ట్ర ఆదాయం రెట్టింపు అవుతుంది. సంపద సృష్టి ద్వారా వచ్చే ఆదాయాన్ని నిరుపేదలను పేదరికం నుంచి బయటకు తెచ్చేందుకు ఖర్చుపెడతాం. కియాతో అనంతపురంలో తలసరి ఆదాయం 30వేలు పెరిగింది.

### చట్టాలను అధికారపార్టీకి చుట్టంగా మార్చారు

2019కి ముందు నాపై ఒక్క కేసు లేదు. ఏనాడు పోలీసు స్టేషన్ కు వెళ్లలేదు. ప్రపంచబ్యాంకులో పనిచేశాను. వైసిపి ప్రభుత్వం వచ్చాక ఆరేడు సార్లు స్టేషన్ కువెళ్లివచ్చా. టిడిపి, జనసేనతో పాటు ప్రజలను కూడా తప్పుడు కేసులతో ఇబ్బంది పెట్టారు. అందుకే పాదయాత్రలో దొంగకేసులు ఎత్తివేస్తానని శిలాఫలకం వేశాను. జగన్ ప్రభుత్వంలో ఎపి ప్రజలంతా బాధితులయ్యారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేకుండా పోయింది, కార్మిక, ఉద్యోగ, విద్యార్థి సంఘాలు కూడా బయటకు రాలేని పరిస్థితి. ఫీ రీఎంబర్స్ మెంట్ అడిగితే విద్యార్థులపై కేసులు పెట్టారు.

ఎయిడెడ్ విద్యాసంస్థల ప్రైవేటీకరణపై ఆందోళనచేస్తే కళాశాలల్లోకి పోలీసులను పంపారు. అందుకే చట్టాలను ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టను అని చెప్పాం రాజ్యాంగ బాధ్యతను విస్మరించి చట్టాన్ని ఏలినవారికి చుట్టంగా మారిస్తే రాజ్యాంగం ఎందుకు? అధికారంలోకి వచ్చాక చట్టాలను ఉల్లంఘించి ప్రజలు, కార్యకర్తలను ఇబ్బందిపెట్టిన వారిని జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేసి జైలుకు పంపుతాం. పవన్ వాలంటీర్ల గురించి మాట్లాడితే క్రిమినల్ కేసు పెట్టారు. చంద్రబాబును 53రోజులుకు పంపారు, నారాయణను వేధించారు. వీటన్నిటికీ మేం వచ్చాక ఫుల్ స్టాప్ పెడతాం.

### మూడేళ్లలో నెల్లూరుకు ఎయిర్ పోర్టు తెస్తాం

చంద్రబాబు సింహం లాంటి వారు. ఎక్కడ ఉన్నా సింహం సింహమే. స్కిల్ డెవలప్ మెంట్ ఆయన గట్టిగా నమ్మారు. సీమెన్స్ తో ఒప్పందం చేసుకున్నాం. ఐటితోపాటు బ్లూకాలర్ స్కిల్స్ కూడా నేర్పించాం. ఆర్ఎఫ్‌పిలో స్పష్టంగా చెప్పాం. అందువల్లే తప్పుడు ఆరోపణలతో సిఐడి కోర్టులో చార్జిషీటు వేసినా తీసుకోలేదు. మొదటి వందరోజుల్లో స్కిల్ డెవలప్ మెంట్ తెస్తాం. మా వద్ద ఉన్న అద్భుత దీపం పేరు సిబిఎన్, రాష్ట్ర ప్రజలకు కష్టాల్లోనే చంద్రబాబు గుర్తుకు వస్తారు.

2014లో సీఎం అయ్యాక సంక్షేమం, అభివృద్ధిని సమంగా ముందుకు తీసుకెళ్లారు. 200 పెన్షన్ 2వేలుచేశారు, పరిశ్రమలు తెచ్చారు. ఆదాయం పెంచి అభివృద్ధి చేశారు. మళ్లీ అధికారంలోకి వచ్చాక అదే వరవడిని ముందుకు తీసుకెళ్తాం. గతంలో మాదిరిగా ఐటి పరిశ్రమలు ఎపికి తెస్తాం. విశాఖలో ఐటికి ఎకో సిస్టమ్ ఉంది. గతంలో అక్కడ అనేక పరిశ్రమలు తెచ్చాం. కృష్ణాకు హెచ్ సిఎల్, చిత్తూరుకు జోహో వంటివి తెచ్చాం.

నెల్లూరుకు ఐటితోపాటు మ్యానుఫ్యాక్చరింగ్ తెచ్చే బాధ్యత నాది. కర్నూలులో ఎయిర్‌పోర్టు కట్టింది చంద్రబాబు, విజయవాడ విమానాశ్రయాన్ని విస్తరించింది చంద్రబాబు. విజయవాడ ఎయిర్ పోర్టు అభివృద్ధికి గత ప్రభుత్వం భూసేకరణ చేస్తే ఈ



ప్రభుత్వం ఆపేసింది. భోగాపురం ఎయిర్ పోర్టుకు భూసేకరణ చేసి జిఎంఆర్ కు ఇచ్చింది కూడా చంద్రబాబే. నెల్లూరుకు ఇంకా పరిశ్రమలు వచ్చే అవకాశం ఉంది. మొదటి మూడేళ్లలో నెల్లూరుకు ఎయిర్ పోర్టు తెస్తాం.

### నెల్లూరులో వార్ వన్ సైడ్ ఖాయం

నెల్లూరును నారాయణ ఎలా అభివృద్ధి చేశారో చూశాం. 4,500 కోట్లతో అభివృద్ధి చేశారు. భూగర్భ డ్రైనేజి, పేదలకు 4వేల ఇళ్లు నిర్మించారు. 43వేల ఇళ్లకు శంకుస్థాపన చేశారు. భూగర్భ డ్రైనేజి పెండింగ్ పనులు పూర్తిచేయలేని దద్దమ్మ సర్కారు జగన్ ప్రభుత్వం. రాబోయే ఎన్నికల్లో ఉమ్మడి నెల్లూరు జిల్లాలో టిడిపికి 10కి 10 టిడిపికి ఇవ్వండి... అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తాం. నెల్లూరుకు పెట్టుబడులు తెస్తాం, ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకుంటాం.

ఇక్కడి ప్రభంజనం చూస్తుంటే టిడిపి విజయ ఢంకా మోగించి నెల్లూరులో వార్ వన్ సైడ్ ఖాయం. నెల్లూరులో 10కి 10 అసెంబ్లీ స్థానాలు వైసిపికి ఇస్తే అయిదేళ్లలో ఒక్కరికి ఉద్యోగం కల్పించారా? డిఆర్ డిఓ 3వేల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు సిద్ధమైతే సిఎం వైఖరి వల్ల పక్క రాష్ట్రానికి వెళ్లిపోయింది. అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా నెల్లూరుకు సెంబ్ కార్ప్ వంటి పరిశ్రమలు తెచ్చాం. కేవలం రాజధాని తరలిస్తే అభివృద్ధి వికేంద్రీకరణ జరగదు. మెగా డిఎస్సీ అన్నారు, 2.30లక్షల ఉద్యోగాలు, కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ అన్నారు. ఒక్క అవకాశం మాయలో పడి రాష్ట్రం సర్వనాశనమైంది. మా మొదటి సంతకం మెగా డిఎస్సీపైనే... అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం, ఉద్యోగాలువచ్చే వరకు 3వేల నిరుద్యోగ భృతి ఇస్తాం.

### టిడిపి అభ్యర్థులను గెలిపిస్తే నెల్లూరులో ట్రిపుల్ ఇంజన్ అభివృద్ధి

సింహపురి యూత్ పవర్ అదిరిపోయింది. ప్రపంచంలో ఎక్కడకు వెళ్లినా నెల్లూరు వాళ్లే ఉంటారు. బిజినెస్ లు పెట్టి అభివృద్ధి చేయాలన్నది నెల్లూరు డిఎన్ ఎలోనే ఉంది. నారాయణ గురించి చెప్పాల్సిన అవసరం లేదు. నా ఉన్నతికి నారాయణే కారణం. నెల్లూరును ఎలా అభివృద్ధి చేశారో మీకు తెలుసు. ఆయనను భారీ మెజారిటీతో గెలిపించండి. నెల్లూరు, మంగళగిరి పోటీపడి అభివృద్ధి చేస్తాం. వేమిరెడ్డి వైసీపీ లో ఉన్నపుడు కూడా ఆయన సేవా కార్యక్రమాలు చూశాను. ఆయన ద్వారా ప్రేరణ పొందాను.

స్వంత నిధులతో గ్రామాల్లో తాగునీటి పథకాలు అభివృద్ధి చేశారు. ఈ ప్రభుత్వ విధానం నచ్చక రాజీనామా చేసి వచ్చి, టిడిపి తరపున లోక్ సభ ఎంపిగా పోటీచేస్తున్నారు. భారీ మెజారిటీతో ఆయనను లోక్ సభకు పంపండి. హైదరాబాద్, సికింద్రాబాద్ మాదిరిగా నెల్లూరు సిటీ, రూరల్ అభివృద్ధి చేస్తాం. రొట్టెల పండుగ జరిగితే నారాయణ చంద్రబాబుతో పోరాడి నిధులు తెచ్చేవారు. చిన్నపనులకు నిధులు తేలేకపోతున్నానని కోటంరెడ్డి టిడిపిలో చేరారు. ఈ ముగ్గురిని గెలిపిస్తే డబుల్ ఇంజన్ కాదు, త్రిబుల్ ఇంజన్ లా నెల్లూరును అభివృద్ధి చేస్తారు.

కేంద్ర సంస్థలు తీసుకురావాలంటే ఎంపిపైనే బాధ్యత ఉంటుంది. ఆయన పోరాడి కేంద్ర సంస్థలు తెస్తారు, వేమిరెడ్డికి అద్భుతమైన నెట్ వర్క్ ఉంది. పెట్టుబడులు తెచ్చే బాధ్యత తీసుకుంటారు. వైసిపి ఎంపి అభ్యర్థిగా విజయసాయి నిలబడుతున్నారు. జగన్ అన్ని కుంభకోణాల్లో ఆయన ఎ2 గా ఉన్నారు. విశాఖను సర్వనాశనం చేసిన వ్యక్తి, గీతం విద్యాసంస్థలను నాశనం చేయాలని కంకణం కట్టుకున్న వ్యక్తి, రుషికొండకు గుండుకొట్టిన వ్యక్తి విజయసాయి రెడ్డి.

విశాఖలో ఖాళీ భూములు కబ్జాచేసిన వ్యక్తి నెల్లూరులో నిలబడుతున్నారు. ఆయనకు అవకాశమిస్తే ఇంటిపై కప్పు కూడా ఎత్తుకెళ్తారు. మీ ఇళ్లు కొట్టేయాలని ఆలోచిస్తున్నారు. జోనల్ కోఆర్డినేటర్ గా విశాఖకు ఒక్క పరిశ్రమ, ఒక్క ఉద్యోగం తెచ్చారా? విశాఖను గంజాయికి అడ్డగా మార్చేశారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించి అభివృద్ధికి బాటలు వేసుకోండి.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com



డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 02, మే 2024





# చంద్రబాబు ఎక్కడున్నా సింహం సింహమే

- భూమిపై ఏ ముఖ్యమంత్రీ శాశ్వతం కాదు
- కాలేజీలో చేసేవన్నీ చేశాం
- అప్పులతో సంక్షేమం కాదు
- యువగళం సభలో యువత ప్రశ్నలు- లోకేష్ సమాధానాలు

**ఫ్రెడ్రిక్-యాంకర్:** స్టాన్ ఫోర్డ్‌లో ఎంబీయే చేసిన అతికొద్ది మంది వ్యక్తుల్లో లోకేష్ గారు ఒకరు. అదొక డ్రీమ్. స్టూడెంట్ గా అక్కడ ఏం నేర్చుకున్నారు? ఇక్కడ ఎలా ఇంప్లిమెంట్ చేస్తున్నారు, స్టూడెంట్ గా చాలా సరదాలు ఉంటాయి. మీకు సరదాలు ఏమీ లేవా?

**నారా లోకేష్:** కాలేజీలో చేసేవన్నీ చేశాం. స్టాన్ ఫోర్డ్‌లో చాలా క్రమశిక్షణ ఉంటుంది. ఎంబీయే చేసేప్పుడు పరీక్షలకు ఇన్విజిలేటర్లు ఉండరు. మనం తప్పు చేయకూడదు. ఎవరైనా తప్పు చేస్తే చెప్పాలి. పరీక్షల్లో కాపీ కొట్టడాలు ఉండవు. ఒకే రూమ్ లో 80 మంది పరీక్షలు రాసేవారు. ఒక్కరు కూడా అటూఇటూ చూసేవారు కాదు. అదీ క్రమశిక్షణ. జీవితంలో రాణించాలంటే పట్టుదల, క్రమశిక్షణ అవసరం అని అప్పుడే తెలుసుకున్నా.

**ఫ్రెడ్రిక్-యాంకర్:** ఉచిత పథకాల వల్ల శ్రీలంక అవుతుందని చెప్పారు. ఇప్పుడు మేనిఫెస్టోలో అనేక హామీలు ఇచ్చారు. దీనిని ఎలా చూస్తారు?

**నారా లోకేష్:** మన మేనిఫెస్టోలో మొదటి హామీ 20 లక్షల ఉద్యోగాల కల్పన. దీనివల్ల ఎకానమీ రెండింతలు పెరుగుతుంది. రాష్ట్రానికి ఆదాయం పెరిగితే వనరులు పెరుగుతాయి. కియా ఫ్యాక్టరీ వల్ల అనంత ప్రజల తలసరి ఆదాయం రూ.30వేలకు పెరిగింది. కియా రావడం వల్ల యాక్సిలరీ యూనిట్ లో పనిచేస్తున్నానని, దానివల్ల రూ.30వేల జీతం వస్తోందని ఓ సోదరి నా వద్దకు వచ్చి చెప్పారు. ఆ కుటుంబాన్ని ఆ సోదరే నడిపిస్తోంది. తనకు వచ్చే జీతం ఖర్చు చేయడం ద్వారా రాష్ట్రానికి ఆదాయం వస్తుంది. ఆ ఆదాయంతో సంక్షేమం చేస్తాం. అభివృద్ధి చేసి సంక్షేమం అందిస్తాం. అప్పులతో సంక్షేమం కాదు. జగన్ రెడ్డి విద్యుత్ ఛార్జీలు 9సార్లు పెంచారు, ఆర్టీసీ ఛార్జీలు 3సార్లు పెంచారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెంచారు. చివరకు క్వార్టర్ బాటిల్ ధరలు కూడా పెంచారు. సీఎంకు విజన్ ఉండాలి. అప్పులతో సంక్షేమం చేస్తే శ్రీలంక పరిస్థితి మనకు వస్తుంది. మనపై 12 లక్షల కోట్ల అప్పు ఉంది. భూమిపై ఏ ముఖ్యమంత్రీ శాశ్వతం కాదు. ప్రజలు శాశ్వతం. వారిపై అప్పుల భారం పడకుండా చూడాలి.

**యువకుడు:** స్టార్టప్ పరంగా మన రాష్ట్రం అట్టడుగున ఉంది. మీ ప్రభుత్వంలో స్టార్టప్‌ల కోసం ఏం చేస్తారు?

**నారా లోకేష్:** టీడీపీ సహకారంతో నెలకొల్పిన స్టార్టప్ ల వల్ల ఫ్రెడిక్ చాలాబాగా సెటిల్ అయ్యారు. మార్కెట్ లింకేజీ, మెంటర్ షిప్ అందిస్తాం. జగన్ రెడ్డికి దోచుకో, దాచుకో మాత్రమే తెలుసు. జగన్ రెడ్డికి అంత్రోపెన్యూర్ అంటే అర్థం కాలేదు. దీంతో ఆయనను అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్ప లేకపోయారు. సీఎం అవగాహనలేమితో మనం చాలా నష్టపోయాం. మనం స్టార్టప్‌ల అభివృద్ధికి అనేక విధాలుగా తోడ్పాటు అందించాం. యువత స్టార్టప్ ల వల్ల అభివృద్ధి చేసే సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటాం. వచ్చే ప్రభుత్వంలో స్టార్టప్‌ల కోసం సహకారం అందిస్తాం.

**యువతి:** పెన్షన్ ఇంటికి రాకపోవడానికి కారణం మీరే అని వైసీపీ అంటోంది. అధికారంలో ఉండి కూడా వైసీపీకి చేతగావడం లేదని మీరంటున్నారు. ఏది నిజం?

**నారా లోకేష్:** నిజం గడపదాటే లోపు అబద్ధం ప్రపంచం చుట్టి వస్తుంది. వాలంటీర్లను ప్రభుత్వ బాధ్యతల నుంచి ఈసీ దూరం పెట్టింది. అందుకే పెన్షన్ ఇంటికి అందించలేక పోతున్నారు. వార్డు, గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్ అందించాలని మేం డిమాండ్ చేశాం. అయినా సీఎస్ పట్టించుకోలేదు. నెలరోజులు ఓపికపట్టండి. మీ ఇంటికే పెన్షన్, ఇతర సంక్షేమ కార్యక్రమాలు అందిస్తాం.

**యువకుడు:** బాబు అంతటి సౌమ్యుడిని కాదు.. నేను మూరుడిని అని అంటున్నారు. దీనికేం సమాధానం చెబుతారు.

**నారా లోకేష్:** అలా ఎందుకు చెప్పానో మీరు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. నేను స్టాన్ ఫోర్డ్ లో ఎంబీయే చేశాను. 2019 ఎన్నికల ముందు నాపై ఒక్క కేసు లేదు. తర్వాత 23 కేసులు పెట్టారు. హత్యాయత్నం కేసు, ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టారు. జగన్ రెడ్డిని ప్రశ్నించిన వారిపై అనేక కేసులు పెట్టి వేధించారు. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత దొంగ కేసులు ఎత్తేస్తాం. జగన్ రెడ్డి పాలనలో ప్రజలందరూ బాధితులయ్యారు. సమాజంలో భయం ఏర్పడింది. చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలి పెట్టనని అందుకే చెప్పా. రాజ్యాంగం కొంతమందికి చట్టాలు అమలుచేసే బాధ్యత అప్పగిస్తే.. చట్టాన్ని చుట్టంగా మార్చారు. పవనన్న వాలంటీర్ల గురించి మాట్లాడితే క్రిమినల్ కేసు పెట్టారు. చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టి 53 రోజులు జైలులో నిర్బంధించారు. పి.నారాయణను ఎన్నో రకాలుగా ఇబ్బంది పెట్టారు.

**యువకుడు:** నెల్లూరులో ఉన్న స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ద్వారా ఎంతోమంది లబ్ధి పొందారు. స్కిల్ కేసులో చంద్రబాబు గారిపై కేసు పెట్టారు. రేపు అధికారంలోకి వచ్చిన తర్వాత నైపుణ్య కేంద్రాలను మళ్లీ ఏర్పాటుచేస్తారా?

**నారా లోకేష్:** చంద్రబాబు ఎక్కడున్నా సింహం సింహమే. చంద్రబాబు ఇప్పటికీ పుస్తకాలు చదువుతారు. ఎప్పటికప్పుడు అన్నీ నేర్చుకుంటారు. యువతకు మంచి ఉద్యోగాలు, నైపుణ్యం కోసం స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు ఏర్పాటుచేయడం జరిగింది. చంద్రబాబు ఏనాడూ తప్పుచేయలేదు. మన ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లో నైపుణ్య శిక్షణ కేంద్రాలను ముందుకు తీసుకెళ్తాం.

**యువతి:** మన రాష్ట్రం 10 లక్షల కోట్లు అప్పులు చేసింది. ఉద్యోగులకు జీతాలు కూడా సక్రమంగా ఇవ్వడం లేదు. మీరు వచ్చిన తర్వాత అప్పు తీరుస్తారా, ఎలా చేస్తారు, మీ దగ్గర అల్లాఉద్దీన్ అద్భుతమైన దీపం ఏమైనా ఉందా?

**నారా లోకేష్:** ఆ దీపం పేరే సీబీఎన్. సంక్షోభంలో చంద్రబాబు గారు గుర్తుకువస్తారు. ఆయన సీఎంగా ఉన్నప్పుడు ఉద్యోగులకు ఫిట్ మెంట్ ఇచ్చారు. పెన్షన్ ను రూ.2వేలు చేశారు. రైతులకు రుణమాఫీ చేశారు. మౌలిక సదుపాయాలు కల్పించాం. పరిశ్రమలు తీసుకువచ్చాం. అభివృద్ధి, సంక్షేమం బ్యాలెన్స్ చేసి ముందుకు తీసుకెళ్తాం.



**రాము:** నెల్లూరుకు సాఫ్ట్ వేర్ పరిశ్రమలు తీసుకువస్తారా?

**నారా లోకేష్:** విశాఖలో సాఫ్ట్ వేర్ రంగానికి కావాల్సిన ఎకో సిస్టమ్ ఉంది. నేను మంత్రిగా ఉన్నప్పుడు అనేక ఐటీ పరిశ్రమలు తీసుకువచ్చా. ఇతర జిల్లాల్లో కూడా అనేక పరిశ్రమలు తీసుకువచ్చా. కృష్ణా జిల్లాకు హెచ్ సీఎల్ వచ్చింది. నెల్లూరుకు మాన్యుఫాక్చరింగ్ జాబ్ లు కూడా తీసుకువచ్చే బాధ్యత నేను తీసుకుంటా.

**వెంకటేష్:** మేడే రోజున కార్మికులకు గౌరవం ఇవ్వాలి. వెయ్యి రూపాయలు బోనస్ ఇవ్వాలని కోరుకుంటున్నాను.

**నారా లోకేష్:** గతంలో చంద్రన్న బీమా ఉండేది. ఎవరైనా ప్రమాదవశాత్తు చనిపోతే రూ.5 లక్షల సాయం చేయడం జరిగింది. మళ్లీ చంద్రన్న బీమా తీసుకువచ్చి కార్మికులను ఆదుకుంటాం.

**యువతి, నారాయణ మెడికల్ కాలేజ్**
ప్రభుత్వ మెడికల్ సీట్లు పెంచాలి. పీజీ స్కాలర్ షిప్స్ అందించాలి.

**నారా లోకేష్:** జగన్ రెడ్డి వచ్చిన తర్వాత పీజీ ఫీజూ రీయింబర్స్ మెంట్, విదేశీ విద్య పథకాలను రద్దు చేశారు. వాటిని మళ్లీ అమలుచేస్తాం. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో సీట్లను అమ్ముకుంటున్నారు. మేం వచ్చిన తర్వాత ఫ్రీ సీట్లు చేస్తాం. మొదటి వందరోజుల్లో చేస్తాం.

**షేక్ సాదిక్:** మన పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నెల్లూరుకు ఎయిర్ పోర్ట్ వస్తుందని హామీ ఇచ్చారు. వైసీపీ వచ్చిన తర్వాత పట్టించుకోలేదు. రేపు అధికారంలోకి వస్తే ఏం చేస్తారు?

**నారా లోకేష్:** కర్నూలులో ఎయిర్ పోర్ట్ కట్టింది, విజయవాడ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసింది చంద్రబాబు. కొత్త టెర్మినల్ కోసం భూసేకరణ చేశాం. తర్వాత జగన్ రెడ్డి నిలిపివేశారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం చంద్రబాబు కృషి చేశారు. జగన్ రెడ్డి వచ్చిన తర్వాత పట్టించుకోలేదు. నెల్లూరులో వచ్చే మూడేళ్లలో ఎయిర్ పోర్ట్ పూర్తి చేసి విమానాలు ఎగిరేలా చేస్తాం.

**యువకుడు:** పాత ఫీజు రీయింబర్స్ మెంట్ విధానం అమలు చేయాలి.

**నారా లోకేష్:** ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలతో అనేక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి. ఫీజు చెల్లించకపోవడంతో సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. మేం వచ్చిన తర్వాత పాత ఫీజు రీయింబర్స్ మెంట్ విధానం అమలు చేస్తాం.

**యువతి:** నాకు పవన్ కల్యాణ్ అంటే చాలా ఇష్టం. టీడీపీ అంటే కూడా ఇష్టం. మీ ఇద్దరు కలిసి ఎన్నికల్లో రావడానికి కారణం ఏమిటి? విడివిడిగా వస్తే ఓడిపోతారనా?

**నారా లోకేష్:** మా స్వార్థం వల్ల రాష్ట్రం నష్టపోకూడదు. ప్రతిపక్ష ఓట్లు చీలకూడదు, కలిసికట్టుగా ఉండాలి, రాష్ట్రం అభివృద్ధి చెందాలనేది మా సంకల్పం. ఆనాడు పవన్ అన్న రాజమహేంద్రవరం జైలుకు వచ్చినప్పుడు కలిసికట్టుగా పోరాడి జగన్ ను తరిమికొడదాం, రాష్ట్రాన్ని కాపాడుకుందామని చెప్పారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని వర్గాలు నష్టపోయాయి. ఉద్యోగులకు జీతాలు అందడం లేదు. విద్యుత్ ఛార్జీలు పెంచారు. ఆక్వా రైతులు నష్టపోతున్నారు. దీంతో కలిసికట్టుగా పోరాడి, ఎప్పుడూలేని మెజార్టీ రావాలి, వైకాపాను భూస్థాపితం చేయాలనే లక్ష్యంతో పొత్తుపెట్టుకున్నాం.

**ఫ్రెడ్రిక్:** ప్రతి జిల్లాకు వెళ్లినప్పుడు బ్యాండేజ్ అని, బెట్టింగ్ స్టార్ అని నిక్ నేమ్‌లు పెడుతున్నారు. దీనికి ఏమైనా హోం వర్క్ చేశారా?


**నారా లోకేష్:** బాగా బెట్టింగ్‌లు పెట్టేవారిని బెట్టింగ్ స్టార్ అంటాం. అరగంట వీడియోలు చేసేవారిని అరగంట స్టార్ అంటాం. గంట వీడియోలు చేసే వారిని గంటస్టార్ అంటాం. వైకాపా అరాచకాలను ప్రజల్లో తీసుకెళ్లేందుకు ప్రజలే ముద్దుగా పేర్లు పెట్టారు. నంద్యాల ఎమ్మెల్యే సండే మాత్రమే కనపడతారు. అందుకే ఆ నిక్ నేమ్ పెట్టాం.

**వెంకటేష్:** 2014లో టీడీపీ ప్రభుత్వం వచ్చినప్పుడు మన నెల్లూరు నగరంలో నారాయణ ఉన్నప్పుడు డ్రైయిన్లు, పార్క్ లు, టిడ్కో ఇళ్లు అభివృద్ధి చేశారు. 2019లో వైకాపా వచ్చిన తర్వాత ఏమీ చేయలేదు. పైకి మాత్రం అన్నీ చేశామని చెబుతున్నారు. మీరు ఇంత చేసి కూడా ఎందుకు చెప్పుకోలేకపోతున్నారు. లోపం ఎక్కడుంది?

**నారా లోకేష్:** నెల్లూరు ప్రజలు బాగా బుల్లెట్ దింపారు. అందుకే బెట్టింగ్ స్టార్ నర్సరావుపేటలో పడ్డారు. ఒకరింటి చెత్త తీసుకుని మరో ఇంట్లో వేస్తే బంగారం అవుతుందా. చెత్త ఎక్కడైనా చెత్తే. తెలుగుదేశం బలహీనత చేసిన పనులు చెప్పుకోలేకపోవడమే. స్కిల్ సెంటర్ల ద్వారా ఇన్ని పనులు చేశామా అని చంద్రబాబు అరెస్ట్ తర్వాత అర్థమైంది. భవిష్యత్ లో చేసే పనులు చెప్పుకుంటాం.

**యువకుడు:** గతేడాది గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ జరిగినప్పుడు 13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. 20 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. ఇప్పడు ఏపీ మొత్తం నిరుద్యోగమే ఉంది. ఈ ఉద్యోగాలు ఎక్కడ వచ్చాయి, అసలు పెట్టుబడులు వచ్చాయా?

**నారా లోకేష్:** మనకు కోడిగుడ్డు మంత్రి ఉన్నారు. పెట్టుబడులు గురించి అడిగితే కోడి ముందా, గుడ్డు ముందా అని అంటారు. 13 లక్షల కోట్లు కాదు కదా. 13 రూపాయల పెట్టుబడులు కూడా రాలేదు. ఒక్క గ్లోబల్ కంపెనీ కూడా రాలేదు. ప్రభుత్వం ఇక్కడున్న కంపెనీలను వేధించి పక్క రాష్ట్రాలకు తరిమివేశారు. వచ్చే నెలలో మన బ్రాండ్ సీబీఎన్ వస్తారు. ప్రమాణస్వీకారం చేసిన వెంటనే కంపెనీలు ఎలా వస్తాయో మీరే చూస్తారు. సైబరాబాద్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్, రింగ్ రోడ్డు చంద్రబాబు తీసుకువచ్చారు. నెల్లూరులో 37వేల మందికి ఉద్యోగాలు ఆనాడే కల్పించాం. మళ్లీ పరిశ్రమలు తీసుకువచ్చే బాధ్యత తీసుకుంటాం.







**యువతి:** అమ్మఒడి అంటున్నారు. ఉచిత పథకాలు వద్దు. ఆ డబ్బుతో పాఠశాలలు, కాలేజీలు బాగు చేయాలి. ప్రతి గ్రామంలో స్కూల్ డెవలప్ మెంట్ చేయాలి. ప్రైవేటు స్కూళ్లకు పిల్లలు ఎందుకు వెళ్తున్నారో ఆలోచించాలి. ప్రభుత్వం పాఠశాలల్లో వసతులు కల్పించాలి. పిల్లలకు ఉచితంగా 15వేలు ఇచ్చే బదులు భోజనం పెట్టండి. పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లేలా చూడాలి. అప్పుడే డీఎస్సీ ద్వారా ఫలితం దక్కుతుంది. నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయి. ఉపాధి హామీ పనుల్లో నాణ్యత ఉండటం లేదు. ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయాలి.

**నారా లోకేష్:** టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు కల్పించా. ఎన్టీఆర్, చంద్రబాబు గారి హయాంలో లక్షా 50వేల టీచర్ పోస్టులు భర్తీ చేశాం. తర్వాత ముఖ్యమంత్రులందరూ 80వేల పోస్టులు మాత్రమే భర్తీ చేశారు. చంద్రబాబు ఉన్నప్పుడు ఏపీపీఎస్సీ బలంగా ఉండేది. ఇప్పుడు రాజకీయ పునరావాసంగా మార్చారు. ఏపీపీఎస్సీలో అవినీతి గురించి మనం చూశాం. సింగిల్ జాబ్ కేలండర్ రావాలి. ప్యూన్ నుంచి గ్రూప్స్ వరకు సింగిల్ నోటిఫికేషన్ లో రావాలి. ఆ బాధ్యత మేం తీసుకుంటాం. సీపీఎస్ వారంలో రద్దు చేస్తానని చెప్పి జగన్ రెడ్డి మాట తప్పారు. దీనిపై అధ్యయనం కోసం కమిటీ వేస్తాం. 117 జీవో ద్వారా విద్యను దూరం చేశారు. నెల రోజులు ఓపిక పడితే 117 జీవో రద్దు చేస్తాం. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. ఐదేళ్లలో చేసి చూపిస్తాం. సంక్షేమం-అభివృద్ధిని బ్యాలెన్స్ చేసుకోవాలి. ఉపాధి హామీని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని కోరుతున్నారు. కేంద్రంతో మాట్లాడి చర్యలు తీసుకుంటాం.

**యువకుడు:** టీడీపీ ప్రభుత్వంలో దామరచర్లలో ఏర్పాటుచేసిన ఎంఎస్ఎంఈ పార్క్ ల ద్వారా 10వేల ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. జగన్ రెడ్డి వచ్చిన తర్వాత ఆ పరిశ్రమలు తరలి వెళ్లాయి. టీడీపీ వచ్చిన తర్వాత పరిశ్రమల ద్వారా ఉద్యోగాలు కల్పిస్తారా?

**నారా లోకేష్:** నెలలో మన ప్రభుత్వం వస్తుంది. గతంలో 35 లక్షల ఉద్యోగాల కల్పన కోసం ఎంవోయూలు కుదుర్చుకున్నాం. ఆ పరిశ్రమలు తీసుకురావాల్సిన అవసరం ఉంది. నెల్లూరుకు కూడా పరిశ్రమలు తీసుకువస్తాం. మన లక్ష్యం 20 లక్షల ఉద్యోగాల కల్పన. వాటిల్లో ఎంఎస్ఎంఈ కీలక పాత్ర పోషిస్తుంది. అందుకోసం కృషిచేస్తాం. యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం.

**యువకుడు:** పక్క రాష్ట్రాలకు వెళితే రాజధాని లేని రాష్ట్రం అని అందరూ హేళన చేస్తున్నారు. అమరావతిని రాజధాని చేస్తారా? అన్న క్యాంటీన్లు ఎన్ని రోజుల్లో ఓపెన్ చేస్తారు?

**నారా లోకేష్:** జగన్ రెడ్డే ఒక పెద్ద జోక్. స్టాండప్ కమెడియన్ లకు జగన్ రెడ్డి బాగా ఉపయోగపడుతున్నారు. విశాఖకు ఎప్పుడు వచ్చినా కొండలు చిన్నవి అవుతున్నాయని, గీతం యూనివర్సిటీ ఓపెన్ యూనివర్సిటీ అయిందని ఎగతాళి చేస్తున్నారు. మనకు ఈ ఎన్నికలు కీలకం. ఆగిపోయిన అమరావతి పనులు కొనసాగిస్తాం. అన్న క్యాంటీన్లు వంద రోజుల్లో ఓపెన్ చేస్తాం.

**జాస్మిన్:** వాలంటీర్లను ఎందుకు వ్యతిరేకించారు, ఇప్పుడు మీరే ఎందుకు కావాలంటున్నారు?

**నారా లోకేష్:** సర్పంచ్ లుగా, కౌన్సిలర్లుగా, కార్పోరేటర్లుగా అనేక మంది ప్రజాప్రతినిధులు ఉన్నారు. వారితో వాలంటీర్ వ్యవస్థను అనుసంధానించలేదు. దీంతో ఇబ్బందులు తలెత్తాయి. మా లక్ష్యం వాలంటీర్లను ప్రజాప్రతినిధులతో అనుసంధానం చేసి పెన్షన్ తో పాటు ఇతర సంక్షేమ కార్యక్రమాలు అందజేస్తాం. వాలంటీర్ వ్యవస్థను కొనసాగించి రూ.10వేలకు జీతం పెంచుతాం.

**యువతి:** మధ్యతరగతి వారు ఉన్నత చదువుల కోసం ఎలా సాయం చేస్తారు? భవన నిర్మాణ కార్మికులను ఏవిధంగా ఆదుకుంటారు?

**నారా లోకేష్:** పై చదువుల కోసం పీజీ ఫీజు రీయంబర్స్ మెంట్, విదేశీ విద్య పథకాలు మేం ప్రవేశపెట్టాం. వేలాది మంది విద్యార్థులకు సాయం అందింది. జగన్ రెడ్డి వచ్చిన తర్వాత రద్దు చేశారు. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే పాత పీజీ ఫీజు రీయింబర్స్ మెంట్ పథకం, విదేశీ విద్య పథకాలు అందిస్తాం. భవన నిర్మాణ కార్మికుల కోసం ఉన్న బోర్డును జగన్ రెడ్డి నాశనం చేశారు. మేం వచ్చిన తర్వాత బోర్డును పునరుద్ధరిస్తాం. గతంలో కార్యక్రమాలు అమలు చేస్తాం.

**యువతి:** ఫీజు రీయింబర్స్ మెంట్ అందక చాలామంది నష్టపోయారు. సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్న మాకు నోటిఫికేషన్లు ఏం వస్తున్నాయో కూడా తెలియడం లేదు. 20 లక్షల ఉద్యోగాల్లో ఉపాధి పొందలేని వారికి ఎలాంటి సాయం చేస్తారు?

**నారా లోకేష్:** జగన్ రెడ్డి మెగా డీఎస్సీ, 2.30 లక్షల ఉద్యోగాలు, జాబ్ కేలండర్, కానిస్టేబుళ్ల ఖాళీలు భర్తీ చేస్తామని చెప్పి మాటతప్పారు. సింగిల్ కేలండర్ ద్వారా ప్రతి ఏడాది అన్ని పోస్టులు ప్రకటిస్తాం. దీనికోసం స్ట్రీమ్ లైన్ పోర్టల్ ఏర్పాటు చేస్తాం. ఫీజు రీయింబర్స్ మెంట్ అందక చాలా మంది నష్టపోయారు. దానివల్ల సర్టిఫికెట్లు అందలేదు. 6 లక్షల మందికి సర్టిఫికెట్లు రాలేదు. దీనికోసం వన్ టైం సెటిల్ మెంట్లు చేసి సర్టిఫికెట్లు అందజేస్తాం. ఉద్యోగం వచ్చే వరకు నెలకు రూ.3వేల నిరుద్యోగ భృతి అందిస్తాం.

**పి.గౌతమి, సుజాత:** సొంత ఇంటి కల నెరవేర్చాలి.

**నారా లోకేష్:** చంద్రబాబు సింగపూర్ వెళ్లి ఇళ్లు ఎలా కడుతున్నారో చూశారు. మంత్రి నారాయణ కూడా అప్పుడు చూశారు. అనంతరం షేర్ వాల్ టెక్నాలజీతో నాణ్యమైన ఇల్లు కట్టాలని సంకల్పించాం. అదేవిధంగా నిర్మించాం. కిచెన్ లో గ్రానైట్ వేశాం. పార్క్, అంగన్ వాడీ సెంటర్, ఆరోగ్య కేంద్రం వంటి మౌలిక వసతులు కూడా కల్పించాం. ప్రతి ఒక్కరి కల సొంతిల్లు. ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు కట్టించాలని మోడీ లక్ష్యంగా పెట్టుకున్నారు. నెల్లూరు పట్టణానికి 43వేల ఇళ్లు కేటాయించాం. ఇవి పూర్తైతే అందరికీ ఇవ్వవచ్చు. వచ్చే ప్రభుత్వంలో నిరుపేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తాం.

**నజమ్ మహ్మద్:** వీఆర్ స్కూల్ కు చరిత్ర ఉంది. ఇప్పుడు మూత పడింది. తిరిగి ప్రారంభిస్తారా? వీఆర్ గ్రౌండ్ ను స్పోర్ట్ యాక్టివిటీకి మాత్రమే వినియోగించేలా చూడాలి. జాబ్ స్కిల్స్ అప్ గ్రేడ్ చేయాలి.

**నారా లోకేష్:** వీఆర్ స్కూల్ విషయంలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. విద్య విషయంలో కేజీ నుంచి పీజీ వరకు ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. ఆ విధంగా చర్యలు చేపడతాం..

5

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 02, మే 2024






## వైసీపీని ఇంటికి సాగనంపుదాం

- కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి కుటుంబానికి లబ్ధి
- సుజనా చౌదరి

**విజయవాడ,మహానాడు:**
ఏపీలో అయిదేళ్ళపాటు జగన్ అరాచక పాలన చేశారని, ఎన్నికల్లో వైసీపీని ఇంటికి పంపుదామని విజయవాడ పశ్చిమ ఎన్డీఏ కూటమి అభ్యర్థి సుజనా చౌదరి పిలుపు నిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బ్రాహ్మణ వీధి నుంచి 52వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు ఈగల సాంబ,



టీడీపీ మాజీ కార్పొరేటర్ ఉమ్మడి చంటితో కలిసి కొత్తపేట కోమల విలాస్, చేపల మార్కెట్, శ్రీనివాస్ మహల్ ప్రాంతాల్లో సుజనా ప్రచారం చేశారు.

కొండ ప్రాంత వీధులలో తిరుగుతూ స్థానికులను ఓట్లు అభ్యర్థించారు. ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలు, ఎన్డీఏ ఇస్తున్న హామీలపై అవగాహన కల్పించారు. కూటమి అధి కారంలోకి వచ్చిన వెంటనే ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా పథకాలను అమలు చేస్తామని తెలిపారు. నియో జక వర్గంలోని విద్య వైద్యం తాగు నీటి సదుపాయాలని మెరుగుపరుస్తానని కొండ ప్రాంత ప్రజలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

ప్రతి డివిజన్‌లో ఎంపీ ఎమ్మెల్యే ఆఫీసులను ఏర్పాటు చేసి 24 గంటలు ప్రజలకు సేవ చేస్తామన్నారు. ఐదేళ్ల జగన్ పాలనలో ప్రజలకు చేసింది శూన్యం అన్నారు. అవి నీతి అరాచక పాలన త్వరలోనే అంతం చేయాలని. కూటమి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని చెప్పారు.

ప్రచారంలో భాగంగా కోమల విలాస్ ప్రాంతంలోని సర్దార్ మరుపిళ్ళ చిట్టి కాంగ్రెస్ కార్యాలయాన్ని సుజనా సందర్శించారు. కార్యాలయ ఇన్ చార్జ్ పోతిన బేసు కంటేశ్వరుడు సుజనాకు స్వాగతం పలికారు.

కాంగ్రెస్ నాయకులు మరుపిళ్ల చిట్టి చిత్రపటానికి సుజనా పూలమాలలు వేసి నివాళులర్పించారు. పశ్చిమ



నియోజకవర్గం ఉద్యమాల పురిటి గడ్డ అని, స్వాతంత్రో ద్యమంలో ఎంతోమంది నాయకులను తయారు చేసి ప్రజాసేవకు అంకితం అయ్యేలా చేసిందని, తను కూడా ఈ ప్రాంతం నుంచి పోటీ చేయటం అదృష్టంగా భావిస్తున్నా నని అన్నారు. పార్టీలకతీతంగా అందరూ కూటమిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

53వ డివిజన్‌లో టీడీపీ అధ్యక్షుడు రావుల సత్యనారా యణతో కలిసి చేపల మార్కెట్ ప్రాంతాలలో ప్రచారం చేశారు. సుజనా వెంట ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి ఎం ఎస్ బేగ్, టీడీపీ అధికార ప్రతినిధి నాగూల్ మీరా, బీజేపీ నాయకులు పైలా సోమినాయుడు, కూటమి నాయ కులు అభిమానులు స్థానిక ప్రజలు భారీగా పాల్గొన్నారు.







## వైసీపీ పాలనలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి

- లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరిన వెంకటగిరి ప్రముఖులు : నారా లోకేష్

**నెల్లూరు,మహానాడు:**
విధ్వంస పాలనకు చరమగీతం పాడేందుకు ప్రతి ఒక్కరు కలిసి రావాలన్న నారా లోకేష్ పిలుపునకు విశేష స్పందన లభిస్తోంది. నెల్లూరు జిల్లా వెంకటగిరి రూరల్ మండల ఎంపీపీ తంబిరెడ్డి తనూజా రెడ్డి, ఆమె భర్త శివారెడ్డితో పాటు 20 కుటుంబాలు నారా లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. నెల్లూరులోని పీఎస్ఆర్ కల్యాణ మండపం వద్ద యువగళం క్యాంప్‌లో వీరికి పసుపు కండువాలు కప్పి యువనేత సాదరంగా తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. వైసీపీ పాలనలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది. కొత్త పరిశ్రమలు రాకపోగా.. ఉన్న పరిశ్రమలనే తరిమివేశారు. దీంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువత పొరుగు రాష్ట్రాలకు తరలివెళ్తున్నారు. రాష్ట్ర పునర్ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరం కృషిచేయాల్సిన అవసరం ఉంది. పార్టీలో చేరిన వారు వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం గెలుపునకు కృషిచేయాలని కోరారు.

పార్టీలో చేరిన వారిలో వెంకటగిరి వైస్ ఎంపీపీ భూపతి సుధాకర్, ఎంపీటీసీ గోగుల మల్లికార్జున్, సీనియర్ నాయకులు గొట్లకుంట రామచంద్రారెడ్డి, పులి సుబ్రహ్మణ్యం రెడ్డి, గున్నేరి జనార్ధన్ రెడ్డి, కాపిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, వెంకటగిరి సొసైటీ మాజీ అధ్యక్షులు తోట మురళీకృష్ణ తదితరులు ఉన్నారు. ఈ కార్య క్రమంలో వెంకటగిరి మండల పార్టీ అధ్యక్షులు పప్పు చంద్రమౌళి రెడ్డి పాల్గొన్నారు.

## రామతీర్థం పైపులైన్ పనులను పూర్తి చేస్తాం

- దర్శిలో సాగునీటి కష్టాలకు పరిష్కారం చూపుతాం
- రైతులకు గిట్టుబాటు ధరలు, కోల్డ్ స్టోరేజ్‌ల నిర్మాణానికి కృషి
- పాలకు మద్దతు ధర కల్పించే బాధ్యత టీడీపీ ప్రభుత్వానిదే...
- తాళ్లూరు ప్రచారంలో టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి

**దర్శి, మహానాడు:**
తాళ్లూరు మండలం కొర్రపాటివారిపాలెం, శివరామపురం గ్రామాలలో దర్శి టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి బుధవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె వెంట మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి నియోజకవర్గ టీడీపీ యువ నాయకులు పమిడి రమేష్ పాల్గొన్నారు. గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ మీ గ్రామాలలో సాగునీటి కష్టాలు నేను తెలుసుకున్నాను. రామతీర్థం పైపులైన్ పనులను మన ప్రభుత్వం వచ్చాక పూర్తి చేసుకుందాం..పంటలను కాపాడుకుందామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేయలేని పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాలకు మద్దతు ధర వచ్చే బాధ్యతను టీడీపీ ప్రభుత్వం తీసుకుంటుంది. కూటమి ప్రభుత్వంలో రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించేలా మేనిఫెస్టోలో వెల్లడించారు. కూరగాయ లు నిల్వ ఉండే విధంగా కోల్డ్ స్టోరేజ్‌లు నిర్మించేందుకు కృషి చేస్తాను. గొట్టిపాటి ఆడబిడ్డగా నన్ను ఆదరించి ఈనెల 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో తాళ్లూరు మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, గ్రామ సర్పంచ్, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### కొర్రపాటివారిపాలెం వైసీపీ ఖాళీ

కొర్రపాటివారిపాలెం గ్రామంలో బుధవారం సాయంత్రం గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో గ్రామానికి చెందిన ప్రముఖ వైసీపీ నేత కొర్రపాటి యలమందరావుతో పాటు మరో 20 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశంలో చేరారు. దీంతో గ్రామ తెలుగు దేశంలో జోష్ పెరిగింది. గొట్టిపాటి లక్ష్మిని గెలిపించు కుంటామని ప్రతిన బూనారు.







## కాంగ్రెస్‌లోకి మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

- ఏఐసీసీ ఇన్‌చార్జ్ సమక్షంలో చేరిక

**హైదరాబాద్, మహానాడు:**
గాంధీభవన్‌లో ఏఐసీసీ ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో బుధవారం మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు చేరిన వారిలో డాక్టర్ వెన్నెల అశోక్, సంచార జాతుల కులాలకు చెందిన ముఖ్య నాయకులు ఉన్నారు. వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్ర మంలో డీసీసీ అధ్యక్షుడు రోహిన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు సంగిశెట్టి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.









## భవిష్యత్‌లో మంగళగిరిని ఐటీ హబ్‌గా మారుస్తాం

- ఆవకాయ పట్టాలన్నా, ఐటీ కంపెనీ నడపాలన్నా మహిళలకే సాధ్యం
- పై కేర్ డేటా సెంటర్ ఐటీ ఉద్యోగులతో నారా బ్రాహ్మణి ముఖాముఖి

**మంగళగిరి,మహానాడు:**
కష్టపడే తత్వం, పట్టదలతో సాధించడం వంటి లక్షణాలు మహిళలను సమాజంలో ప్రత్యేకంగా నిలుపుతాయని శ్రీమతి నారా బ్రాహ్మణి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి ఆటోనగర్ లోని పై కేర్ డేటా సెంటర్ ను ఆమె సందర్శించారు. 2017లో ఐటీ మంత్రిగా నారా లోకేష్ ఆహ్వానం మేరకు పై కేర్ కంపెనీ మంగళగిరికి వచ్చింది. ఈ కంపెనీలో ప్రస్తుతం 635 మంది యువతీయువకులు ఉద్యోగం చేస్తున్నారు.

ఈ సందర్భంగా నారా బ్రాహ్మణి మాట్లాడుతూ... సరైన ప్రోత్సాహం ఇవ్వాలేకానీ మహిళలు అద్భుతాలు సృష్టిస్తారు. ఒక ఐటీ కంపెనీలో ఇంతమంది మహిళలు పనిచేయడం నేను మొదటిసారి చూస్తున్నాను. నేనివ్వాళ హెరిటేజ్ ఫుడ్స్, బసవతారకం క్యాన్సర్ హాస్పటల్, ఎన్టీఆర్ ట్రస్ట్ నిర్వహణలో భాగస్వామిని అయ్యానంటే అందుకు నా భర్త నారా లోకేష్ గారు, మా అత్తమామల సహకారమే కారణం. గడిచిన ఐదేళ్లుగా రాష్ట్రం నుంచి అనేక కంపెనీలు వెళ్లిపోయాయి. కొత్త కంపెనీల జాడ లేదు.




యువత ఉద్యోగాలు లేక పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితులు తలెత్తాయి. నేను మీ యువతను కోరేది ఒక్కటే. జాగ్రత్తగా ఆలోచించి ఓటేయండి. అభివృద్ధికి పట్టం కట్టండి. మన ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో నిరుద్యోగం అనే మాట వినబడదు. అలాగే..రాబోయే కాలంలో ఈ పై కేర్ కంపెనీ 10 వేల మందికి ఉపాధి కల్పిస్తుందని నాకు నమ్మకం ఉంది.

పై కేర్ కంపెనీ చైర్మన్ శ్రీమన్నారాయణ మాట్లాడుతూ 2014-19 మధ్య ఏపీకి వచ్చిన మొట్టమొదటి ఐటీ కంపెనీ మా ఈ పై కేర్ డేటా సెంటర్. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని నారా లోకేష్ ఎంతో తపన పడే వారు. ఆయన ప్రోత్సాహంతోనే మంగళగిరిలో కంపెనీ ప్రారంభించాం. ఈ ఐదేళ్లలో ప్రభుత్వం నుంచి మాకు ఎటువంటి సహకారం అందలేదు. అయినప్పటికీ మేము ధైర్యంగా కంపెనీ నడుపుతున్నాం.

భవిష్యత్‌లో మరింతమందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. నారా బ్రాహ్మణితో మాట్లాడేందుకు ఐటీ ఉద్యోగులు ఉత్సాహం కనబరిచారు. భవిష్యత్‌లో మరిన్ని కంపెనీలు తీసుకొచ్చి ఉద్యోగాలు కల్పించాలని కోరారు. కార్యక్రమం జరిగినంతసేపు కంపెనీ ప్రాంగణమంతా జై బాలయ్య నినాదాలతో హోరెత్తింది.





జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 02, మే 2024






## మహిళా సాధికారత కోసం పని చేస్తా

- ఉపాధి అవకాశాలను పెంపొందించేలా చర్యలు తీసుకుంటా: సుజనా చౌదరి

విజయవాడ,మహానాడు:

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది సాధికారత సాధించాలని విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి అన్నారు. భవానీపురం కన్వెన్షన్ సెంటర్ లో ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం మహిళా సాధికారత నైపుణ్య శిక్షణ–ఉపాధి అవకాశాలు సెమినార్ నిర్వహించారు. ?

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని సుజనా అన్నారు. మహిళా హక్కులను జగన్ ప్రభుత్వం కాలరాసిందని, ఇందుకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఆర్కే ఫౌండేషన్ – వృత్తి నైపుణ్య కోర్సులను ప్రవేశపెట్టి మహిళలకి ఉపాధి అవకాశాలను కల్పించడం శుభ పరిణామం అన్నారు. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన ద్వారా లక్షల మంది నిరుద్యోగ యువతి యువకులకు శిక్షణ నిచ్చామన్నారు.

సుజనా ట్రస్ట్ ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా పది వేల మందికి ఉద్యోగ అవకాశాలను కల్పించానన్నారు. రానున్న రోజుల్లో పశ్చిమ నియోజకవర్గంలో వృత్తి శిక్షణ నైపుణ్య కేంద్రాలను ఏర్పాటుచేసి ఉపాధి అవకాశాలను పెంపొందించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. మహిళా సాధికారతే లక్ష్యంగా పనిచేస్తానని భారీ మెజారిటీతో గెలిపించాలని సుజనా విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ జంధ్యాల శంకర్, రోటరీ మాజీ గవర్నర్ రామారావు శ్రామిక విద్యాపీఠం డైరెక్టర్ విద్యా కన్నన్, ఆర్కే ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## 4న దర్శిలో చంద్రబాబు ప్రజాగళం సభ

దర్శి, మహానాడు:

ప్రకాశం జిల్లా దర్శిలో ఈ నెల 4న ఉదయం తొమ్మిది గంటలకు చంద్రబాబు ప్రజాగళం బహిరంగ సభ జరగనుంది. టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి విజయాన్ని కాంక్షిస్తూ జరుగుతున్న ఈ సభకు వేలాదిగా తెలుగు దేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, దర్శి ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, కడియాల లలిత్‌సాగర్, నియోజకవర్గ టీడీపీ యువనాయకుడు పమిడి రమేష్, దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గోరంట్ల రవికుమార్, దర్శి నగర్ పాలక చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య ఒక ప్రకటనలో తెలిపారు.



బహిరంగ సభలో గొట్టిపాటి లక్ష్మి, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు నూకసాని బాలాజీ, అద్దంకి టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్, గొట్టిపాటి భరత్, ఒంగోలు పార్లమెంట్‌లోని ఏడు నియోజకవర్గాల టీడీపీ అభ్యర్థులు, జనసేన జిల్లా అధ్యక్షుడు రియాజ్, దర్శి నియోజకవర్గం జనసేన ఇన్‌చార్జ్ గరికపాటి వెంకట్, బోటుకు రమేష్, వరికూటి నాగరాజు, బీజేపీ నాయకులు మండ పాకుల శ్రీనివాసరావు, నారాయణరెడ్డి, నియోజక వర్గంలోని అన్ని మండలాల కూటమి పార్టీల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొంటారని వివరించారు.

## జగన్ సార్.. నవ సందేహాలకు జవాబు చెప్పండి

- పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలారెడ్డి బహిరంగ లేఖ

విజయవాడ, మహానాడు:

జగన్ సార్..ఎస్సీ, ఎస్టీల అభివృద్ధిపై తాము అడుగుతున్న నవ సందేహాలకు జవాబు చెప్పాలంటూ బుధవారం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలారెడ్డి బహిరంగ లేఖ రాశారు.

1) ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించిన విషయం వాస్తవం కాదా?
2) సాగు భూమి నిచ్చే కార్యక్రమాన్ని ఎందుకు నిలిపివేశారు?
3) 28 పథకాలను అర్థాంతరంగా ఎందుకు ఆపివేశారు?
4) ఎస్సీ, ఎస్టీ పునరావాస కార్యక్రమం ఏపీలో ఎందుకు నిలిచిపోయింది?
5) ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం పెట్టిన విదేశీ విద్య పథకానికి అంబేద్కర్ పేరు ఎందుకు తీసేశారు?
6) దళిత, గిరిజన సిట్టింగ్ ఎమ్మెల్యేలకు ఈసారి ఎందుకు సీట్లు నిరాకరించారు?
7) ఎస్సీ, ఎస్టీలపై రాష్ట్రంలో దాడులు పెరిగాయి..ఇది మీ వివక్ష కాదా?
8) దళిత డ్రైవర్‌ను చంపి...సూట్ కేసులో డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీని ఎందుకు సమర్థిస్తున్నారు?
9) స్టడీ సర్కిల్స్‌కు నిధులు ఇవ్వకుండా వాటిని ఎందుకు నిర్వీర్యం చేస్తున్నారు?

## కార్మిక సోదరులందరికీ మే డే శుభాకాంక్షలు

- టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

మంగళగిరి,మహానాడు:

శ్రమ దోపిడీని ఎదిరించి శ్రమ శక్తి గెలుపొందిన మహోజ్వల చారిత్రాత్మక దినం... మేడే సందర్భంగా కార్మిక సోదరులందరికీ శుభాకాంక్షలు. తమ కష్టంతో ప్రగతి పూర్వక సమాజ నిర్మాణానికి చేయూతమిచ్చే శ్రామికుల హక్కులను కాపాడటంలో తెలుగుదేశం ఎల్లప్పుడూ ముందుంటుంది. ఇందులో భాగంగా నిన్న విడుదల చేసిన 2024 ఎన్నికల కూటమి మేనిఫెస్టోలో కూడా కార్మిక సంక్షేమానికి పెద్ద పీట వేసాం.

రవాణా రంగ కార్మికుల కోసం డ్రైవర్ సాధికార సంస్థ ఏర్పాటు చేసి అన్ని వర్గాల డ్రైవర్లకు ప్రమాద బీమా, హెల్త్ ఇన్సూరెన్స్, విద్యా రుణాలు వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలుచేస్తాం. డ్రైవర్లను ఓనర్లు చేసే లక్ష్యంతో వాహన కొనుగోళ్లకు రూ.4 లక్షల వరకు పొందే రుణాలపై 5% పైబడిన వడ్డీ సబ్సిడీని ఇస్తాం. బ్యాడ్జ్ కలిగిన ప్రతి ఆటో, ట్యాక్సీ డ్రైవర్‌కు, హెవీ లైసెన్స్ కలిగిన ప్రతి లారీ, టిప్పర్ డ్రైవర్‌కు ఏటా రూ.15 వేలు ఆర్థిక సాయం అందజేస్తాం.

గత ప్రభుత్వంలో మాదిరిగా ఈ చేత్తో సాయం ఇచ్చి ఆ చేత్తో పదింతలు జరిమానాలతో తిరిగి లాగేసుకునే మాయలు మేము చేయం. అందుకే జీవో 21 రద్దు చేసి ఫైన్‌ల భారం




తగ్గిస్తాం. అలాగే వాహనాలపై వైసీపీ ప్రభుత్వం పెంచిన గ్రీన్ ట్యాక్స్ ను తగ్గించడానికి కృషిచేస్తాం. ఇకపోతే గత టీడీపీ ప్రభుత్వంలో అమలుచేసిన చంద్రన్న బీమా పథకాన్ని పునరుద్ధరించి అసంఘటిత కార్మికులందరికీ వర్తింప చేస్తాం. సహజ మరణానికి రూ.5 లక్షలు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షలు బీమా సౌకర్యం కలిగిస్తాం. భవన నిర్మాణ బోర్డును పునరుద్ధరిస్తాం. ముఠా కార్మికుల సంక్షేమానికి సైతం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేస్తాం.

కార్మిక సంక్షేమమే పరమావధిగా మేము తీసుకున్న ఈ నిర్ణయాలను చిత్తశుద్ధితో అమలుచేస్తామని హామీ ఇస్తూ... మరోసారి కార్మిక సోదరులందరికీ మేడే శుభాకాంక్షలు.

## టీడీపీ రైతులకు పెద్దపీట

వైసీపీ పాలనలో రైతుకు దగా

తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి

మంగళగిరి,మహానాడు:

టీడీపీ రైతులకు పెద్దపీట వేస్తుందని, కూటమి అధికారంలోకి వచ్చాక సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేసి ప్రతి ఎకరాకు నీరు అందించేందుకు కృషి చేస్తుంది, రైతులకు పెట్టుబడి సాయం సంవత్సరానికి రూ. 20 వేలు అందించి ఆదుకుంటుందని తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసులరెడ్డి అన్నారు. గడచిన ఐదేళ్లలో వైసీపీ రైతులను దగా చేసిందని ఆయన మండిపడ్డారు.

మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలోని కూటమికి వ్యవసాయం, రైతుల గురించి స్పష్టమైన అవగాహన ఉంది. ప్రస్తుతం విడుదల చేసిన టీడీపీ కూటమి మేనిఫెస్టోలో వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశారు. 13వ తేదిన జరగబోయే ఎన్నికల్లో గెలిచి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాబోతోంది. రైతాంగానికి ఏం చేయాలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి తెలుసు. వ్యవసాయ రంగాన్ని ఎలా అభివృద్ధి చేయాలో కూటమికి బాగా అవగాహన ఉంది.

రైతుకు అండగా ఎలా నిలవాలి అనే అలోచనతో కూటమి ముందుకు వెళ్తోంది. రైతును ఎలా గెలిపించాలో టీడీపీ కి బాగా తెలుసు. గతంలో వ్యవసాయాన్ని ఎలా నిలబెట్టాలి అనే అంశాలపై లోతైన పరిశీలన చేసిన వ్యక్తి చంద్రబాబు. జగన్ అవగాహన లోపం, బాధ్యతా రాహిత్యంతో వ్యవసాయ రంగం కుదేలైంది. మళ్లీ రైతులకు పూర్వ వైభవం తేవాలన్నదే చంద్రబాబు సంకల్పం.

అందుకే ఎన్నికల మేనిఫెస్టోలో టీడీపీ రైతులకు అండగా ఉండేలా హామీలిచ్చింది. పాడి పంటలకు తోడుగా ఉంటామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు. పంటకు తోడుగా పాడి ఉండాలి. నేడు పాడి కుటుంబ పోషణలో, పిల్లల చదువులో పెద్ద ఎత్తున తోడ్పాటునందిస్తోంది. అలాంటి పాడిని అభివృద్ధికి తోడ్పాటునందించిన ప్రభుత్వం టీడీపీ. టీడీపీ హయాంలో పశువుల కొనుగోలుకు రుణాలు మంజూరు చేశారు.

నాణ్యమైన పాల దిగుబడికి టీడీపీ ప్రభుత్వం సహకరించింది. టీడీపీ హయాంలో ప్రభుత్వ సహకారం అందిచడంతో రైతులు పశువులను కొనుగోలు చేసుకునేవారు. పాడి రంగాన్ని టీడీపీ ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేసింది. టీడీపీ హయాంలో నాణ్యమైన దాన, పశువైద్యం, సబ్సిడీతో మందులు, గోకులాలు ఏర్పాటు చేసి రైతులకు తోడ్పాటునందించారు. గోశాలలు, గోపాల మిత్రలను రిక్రూట్ చేసి పశువుకు వైద్యం అందేలా చూశారు. ఈ వైసీపీ పాలనలో ఐదు సంవత్సరాలు పాడి రంగం మరుగునపడింది. గ్రామ సీమల్లో వెలుగులు నింపాలన్నదే చంద్రబాబు ఉద్దేశం. దీన్ని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి చాలా స్పష్టంగా తెలిపింది.

వైసీపీ పాలనలో భూసార పరీక్షలు మచ్చుకకు కూడా కానరావడంలేదు. టీడీపీ మైక్రో ఇరిగేషన్‌కు సబ్సిడీని



అందించి రైతులకు ప్రోత్సాహం ఇచ్చింది. వైసీపీ హయాంలో వ్యవసాయ భూములు బీడు భూములుగా మారాయి. నాడు జలసిరి ద్వారా బోర్లు వేయించి రైతులను ఆదుకున్నారు. 5 లక్షల సోలార్ పంపు సెట్లు బోర్లకు అందించారు. 13 లక్షల ఎకరాల భూములకు మైక్రో ఇరిగేషన్ ద్వారా నీరు అందించిన ఘనత చంద్రబాబుది. చంద్రబాబు హయాంలో 9 గంటలు నాణ్యమైన విద్యుత్ ను అందించారు. ఆంధ్రప్రదేశ్ లో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్నదే చంద్రబాబు ధ్యేయం. చంద్రబాబు విత్తనం నుంచి విక్రయం వరకు రైతులకు అండగా ఉన్నారు.

వైసీపీ పాలనలో రైతు దగా పడ్డాడు. మోసపోయాడు. వైసీపీ దగా, మోసాలనుండి టీడీపీ రైతాంగాన్ని ఆదుకుంటుంది. ఇవన్నీ మేనిఫెస్టోలో పొందుపరచడం జరిగింది. టీడీపీ ప్రభుత్వ హయాంలో 68 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి 23 ప్రాజెక్టులు పూర్తి చేసింది. ఉన్న 32 లక్షల ఎకరాలకి నీటిని స్థిరీకరించారు. అదనంగా 7 లక్షల ఎకరాలకు నీటి సరఫరా సౌకర్యం కల్పించారు. వైసీపీ ప్రభుత్వం అదనంగా ఒక్క ఎకరాకి కూడా నీరు అందించలేదు. ఉన్న ప్రాజెక్టుల గేట్లు కొట్టుకుపోతే కనీసం మరమ్మత్తులు కూడా చేయలేకపోయింది.

టీడీపీ నేతృత్వంలోని కూటమి సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేసి ప్రతి ఎకరాకు నీరు అందిస్తామని ఎన్నికల ప్రణాళికలో స్పష్టంగా చెప్పింది. ఉత్తరాంధ్రలోని వంశధార నాగావళి నదుల అనుసంధానం మొదలుకొని వంశధార ప్రాజెక్టు, వంశధార రెండవ దశని, తోటపల్లి ఆధునీకరణ చేస్తామని మేనిఫెస్టోలో పేర్కొనడం జరిగింది. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి గోదావరి నుంచి కృష్ణాకు నీటిని తరలించడం ద్వారా కృష్ణా ఆయకట్టుకు నీరు సమృద్ధిగా ఉంటుంది.

అప్పుడు శ్రీశైలం నుండి దిగువకు అవసరమైన నీటిని రాయలసీమకు తరలించి రాయలసీమను రత్నాల సీమగా మారుస్తాం. రెండవ దశలో ఉన్న గాలేరు నగరి రెండవ దశ ఉన్నదాన్ని ఆధునీకరించి నీటిని విడుదల చేయనున్నట్లు తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి వివరించారు

## ప్రజా ఆమోదయోగ్యంగా కూటమి మేనిఫెస్టో

- కూటమి మేనిఫెస్టోతో అన్ని వర్గాలకు మేలు
- పరిశ్రమలు, అగ్రికల్చర్, ఆక్వాకల్చర్ లను అభివృద్ధి చేస్తాం
- యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తాం
- రాష్ట్రంలో ఆదాయాన్ని సృష్టించి మేనిఫెస్టోను పూర్తిగా అమలు చేస్తాం
- సింగిల్ డిజిట్ నుండి డబుల్ డిజిట్ లోకి రాష్ట్ర గ్రోత్ ను తీసుకెళ్తాం
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు యనమల

మంగళగిరి,మహానాడు:

కూటమి మేనిఫెస్టో ప్రజా ఆమోదయోగ్యంగా ఉందని ప్రజలే చెబుతున్నారు. కూటమి మేనిఫెస్టోపై వైసీపీ తప్ప మిగిలిన రాజకీయ పార్టీలన్నీ మెచ్చుకున్నాయి. ఈ మేనిఫెస్టోతో ప్రజలకు మేలు జరుగుతుందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు అన్నారు.

బుధవారం నాడు ఆయన మీడియా( జూమ్ మీటింగ్) సమావేశంలో మాట్లాడుతూ....జగన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రాన్ని వినాశనం చేసింది. వినాశనం నుండి ఉన్నతి స్థితికి తీసుకు వెళ్లడానికి ప్రజా మేనిఫెస్టోను రూపొందించాం. ఈ మేనిఫెస్టోతో అన్ని వర్గాలకు మేలు జరుగుతుంది. ఇప్పటికే రూ. 14 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయి. ఈ మేనిఫెస్టోను ఎలా అమలు చేస్తారన్న అనుమానాలు కొంతమంది వ్యక్తం చేస్తున్నారు. దాన్ని నివృత్తి చేయడం కూటమి బాధ్యత.

ఉన్న న్యాచురల్ రిసోర్సెస్‌ను ఉపయోగించుకుంటే ప్రభుత్వానికి చాలా ఆదాయం చేకూరుతుంది. ఉన్న వనరులను వినియోగించుకుని ప్రైవేట్ పరం అవుతున్న ఆదాయాన్ని ప్రభుత్వ ఖజానాకు మళ్లించడం ద్వారా ప్రభుత్వం ఆదాయం పెరుగుతుంది. దీంట్లో వైసీపీ పూర్తిగా ఫెయిల్ అయ్యింది. మైన్స్‌ను దుర్వినియోగం చేశారు. మద్యంలో అక్రమాలకు పాల్పడ్డారు. పక్కదారి పడుతున్న సొమ్ములను ప్రభుత్వానికి మళ్లీస్తే రాష్ట్ర ఆదాయం పెరుగుతుంది.



డీబీటీ ఇస్తున్నామని చెబుతూ వైసీపీ ప్రభుత్వం అనవసర ఖర్చులను పెట్టింది. ఉదా: అక్కరలేని అడ్వైజర్లు ఎంతోమంది ఉన్నారు. కొత్త ప్రభుత్వం రాగానే ఇలాంటి వేస్ట్ ఖర్చులను తగ్గించి ఇలాంటి అడ్వైజర్లను తొలగిస్తాం. రెవెన్యూ రేసియో చాలా తక్కువగా ఉంది. జగన్ రెడ్డి, జే గ్యాంగ్ దోపిడీతో ట్యాక్స్ రెవెన్యూ అంతా తగ్గిపోయింది. దాన్ని దారిలోకి తీసుకు వస్తాం. ఓన్ ట్యాక్స్ రెవెన్యూ కూడా పెద్దగాలేదు.

ట్యాక్స్ జీఎస్డీపీ రేసియోలో ఏపీ ప్రభుత్వం చాలా లో లెవల్ లో ఉంది. కూటమి అధికారంలోకి రాగానే ట్యాక్స్ లు పెంచకుండా ఓన్ ట్యాక్స్ రెవెన్యూ పెంచుకునేలా చర్యలు తీసుకుంటాం. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ట్యాక్సేషన్ లో ఎవరైనా ట్యాక్స్ కట్టకుంటే వారికి నోటీసు ఇచ్చినప్పుడు 50% లేదా 80% కట్టి కోర్టుకు వెళతారు. ఆ విధానం ఓన్ ట్యాక్స్ రెవెన్యూలో లేదు. దాన్ని కూడా తీసుకువాల్సి ఉంది. ఓన్ ట్యాక్స్ రెవెన్యూ పెంచుకోవడానికి ఉన్న అవకాశాలన్నీ సద్వినియోగం చేసుకుంటే ఆదాయం పెరుగుతుంది.

రాజ్యాంగం ప్రకారం రాష్ట్రాలకు రావాల్సిన నిధుల్లో మనకు 14 ఫైనాన్స్ కమిషన్ 2% పెంచితే 15 ఫైనాన్స్ కమిషన్ లో గత సంవత్సరం 41% ఉన్న స్టేట్ కు ఇచ్చే రెవెన్యూను 40% కి తగ్గించారు. 1% శాతం తగ్గటంతో రాష్ట్రానికి రూ. 1500 కోట్లు కేంద్ర నిధుల్లో కోత పడింది. నేడు కేంద్రం మనకు సపోర్టు చేస్తుంది. 16 ఫైనాన్స్ కమిషన్ తో చర్చించి ఇప్పుడు స్టేట్ కు రావాల్సిన గ్రాంట్ ను 50 శాతం పెంచేలా కృషి చేస్తే రాష్ట్ర ఆదాయం పెరుగుతుంది.

టీడీపీ ప్రభుత్వంలో ఎకనామిక్ గ్రోత్ రేట్ డబుల్ డిజిట్ లో ఉంటే.. వైసీపీ దాన్ని సింగిల్ డిజిట్ కు తెచ్చింది. కూటమి అధికారంలోకి రాగానే మళ్లీ డబుల్ డిజిట్ కు జీఎస్డీపీని తీసుకు వస్తాం. అభివృద్ధికి వైసీపీ ప్రభుత్వం యావరేజ్ గా 12 వేల కోట్ల కంటే ఎక్కువ ఖర్చు పెట్టలేదు. అందులో మళ్లీ జీతాలు కూడా ఉన్నాయి. దీంతో రాష్ట్రంలో అభివృద్ధి దూరం అయ్యింది. కనీసం రోడ్ల గుంతలు కూడా పూడ్చలేకపోయారు. అభివృద్ధి ఉంటే అక్కడ ఆదాయం సృష్టి జరుగుతుంది. దాంతో రాష్ట్రంలో ఆదాయం పెరిగి రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది.

టీడీపీ మేని ఫెస్టోతో బలహీన వార్గాలకు ఎంతో మేలు జరుగుతుంది. యువతకు ఉద్యోగాలు వస్తాయి. అధిక ధరలు నియంత్రణలోకి వస్తాయి. అనవసరమైన ఖర్చులు అదుపులోకి వస్తాయి. చిరు వ్యాపారులకు, మహిళకు మేలు జరుగుతుంది. పనుల కల్పనతో రాష్ట్ర ఆదాయం పెరుగుతుంది. రూరల్ ఎకానమి రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కీలకం. వైసీపీ పాలనలో ఆగ్రో ఇండస్ట్రీలు అన్ని దెబ్బతిన్నాయి. కోఆపరేటివ్ సిస్టమ్ ను డవలప్ చేయాల్సి ఉంది. ఆగ్రోప్రొసెస్ ఇండస్ట్రీస్, హార్టీకల్చర్, ఆక్వాకల్చర్, లైవ్ స్టాక్ లు అన్నీ కూడా రాష్ట్ర గ్రోత్ ను పెంచేవి. ఇప్పుడు ఇవి అన్ని కూడా పడిపోయాయి. వీటిని గాడిలో పెడితే రాష్ట్రంలో ఆదాయం పెరుగుతుంది. సంపద పెరిగే విధంగా అన్ని సెక్టార్ లపై దృష్టి పెడతాం.

ఈ ఐదు సంవత్సరాల్లో ఇండస్ట్రియల్ సెక్టార్ నెగిటీవ్ గ్రోత్ లోకి పడిపోయింది. ఉన్న పరిశ్రమలు పారిపోయాయి. జగన్ ప్రభుత్వంలో ఒక్క పరిశ్రమ రాలేదు. దాన్ని మళ్లీ సెట్ రైట్ చేయాలి కొత్త పరిశ్రమలను తీసుకు రావాలి. పరిశ్రమలు వస్తే ఉద్యోగాలు వస్తాయి. ఉద్యోగాలు వస్తే ఆదాయం పెరుగుతుంది. పేదల ఆదాయం పెరుగుతుంది. పేదలు, యువతను దృష్టిలో పెట్టుకుని కూటమి మేనిఫెస్టోను రూపొందించాం.

100శాతం హామీలను అమలు చేయగలిగే మేని ఫెస్టో ఇది. ఎటువంటి సందేహాలు అక్కరలేదు. వైసీపీ పాలనలో విద్యావస్థ సర్వ నాశనం అయ్యింది. వైసీపీ పాలనలో పేదలకు ఆరోగ్యం అందని పరిస్థితి నెలకొంది. పేదల ఆరోగ్య రక్షణకు కూటమి కట్టుబడి ఉంది. ఓవరాల్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీని తీసుకువస్తాం. ఎడ్యుకేషన్ స్కాలర్ షిప్ లను ఇచ్చి విద్యార్థులను ఆదుకుంటాం.

ఇండస్ట్రీస్, అగ్రికల్చర్ సెక్టార్‌లు భాగుపడితే... ఆటోమెటిక్ గా సర్వీస్ సెక్టార్ బాగుపడుతుంది. సర్వీస్ సెక్టార్ ను వైసీపీ నాశనం చేసింది. టూరిజం, ఐటీలను పట్టించుకోలేదు. రాష్ట్రానికి ఆదాయం పెంచాలన్న ఆలోచన చేయలేదు. వాళ్ల సొంత ఆదాయం పెంచుకోవడంపైనే శ్రద్ధపెట్టారు. సంక్షేమంతో పాటు, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని కూటమి మేనిఫెస్టోను తయారు చేశారు. కూటమి మేనిఫెస్టోతోనే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని యనమల పేర్కొన్నారు.




జనం గుండె చప్పుడు

# మహానాడు

7

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 02, మే 2024


## జగన్ రాక్షస పాలన నుంచి విముక్తి పొందాలి

- మరో అవకాశం ఇస్తే భవిష్యత్తు లేదు
- కొమెరపూడిలో కన్నా లక్ష్మీనారాయణ ప్రచారం
- పాలాభిషేకాలతో స్వాగతం పలికిన గ్రామస్తులు
- గ్రామ సమస్యలు పరిష్కరిస్తామని హామీ

**పల్నాడు జిల్లా సత్తెనపల్లి, మహానాడు:**

సత్తెనపల్లి రూరల్ మండలం కొమెరపూడి గ్రామంలో బుధవారం సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. పెద్దఎత్తున గ్రామస్తులు పూలవర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశక్తి పేరుతో తల్లికి వందనం పథకం ద్వారా చదవుకునే ప్రతి బిడ్డకు రూ.15 వేలు, రైతులకు ఏడాదికి రూ.20 ఆర్థికసాయం, నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు, రూ.3 వేల నిరుద్యోగ భృతి, ఆడపడుచులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఇంటింటికీ ఉచితంగా రక్షిత తాగునీరు తదితర పథకాలను సూపర్ 6 పేరుతో అమలు చేయనున్నట్లు తెలిపారు. పేదలను ధనికులు చేసేందుకు చంద్రబాబు ప్రణాళిక రూపొందించారని వివరించారు. జగన్ పాలనలో రాష్ట్ర భవిష్యత్తు అంధకారమైందని, సంపద దోపిడీ జరిగిందని విమర్శించారు. ప్రజాస్వామ్యం రాక్షసుల దాడికి గురైందని, ఒక్క అవకాశం ఇచ్చిన పాపానికి జగన్ ప్రజలను పీక్కుతింటున్నాడని, ఈ బహుదూర్ ప్రభుత్వాన్ని సాగనంపుదామని పిలుపునిచ్చారు. ఇచ్చిన హామీల్లో ఒకటి కూడా నెరవేర్చకుండా మళ్లీ కొత్త మేనిఫెస్టో జగన్ నాటకం ఆడుతున్నాడు. ఈ రాక్షస ప్రభుత్వాన్ని ఇంటికి సాగినంపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తును మార్చే కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకుందామని




కోరారు. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే చంద్రన్న పాలన కోసం రాష్ట్రం ఎదురుచూ స్తోంది.. రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా శ్రీకృష్ణదేవ రాయలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### జగ్గయ్యపేట అభ్యర్థి
## తాతయ్య ప్రచారం

**జగ్గయ్యపేట, మహానాడు:**

సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని కోరుతూ తోటచర్ల గ్రామంలో జగ్గయ్యపేట టీడీపీ అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య బుధవారం ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన పెనుగంచిప్రోలు మండలం తోటచర్ల గ్రామంలో పర్యటించారు. మేనిఫెస్టోలో అంశాలను ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా కేశినేని శివనాథ్‌ను గెలిపించాలని కోరారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బోండా ఉమ రోడ్ షో

**విజయవాడ, మహానాడు**

సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని 64వ డివిజన్ ప్రజాశక్తి నగర్ నాలుగు స్తంభాల నుంచి కండ్రిక సెంటర్ వరకు విజయవాడ సెంట్రల్ టీడీపీ అభ్యర్థి బోండా ఉమామహేశ్వరరావు బుధవారం రోడ్ షో నిర్వహించారు. సెంట్రల్ నియోజకవర్గంలో తాను అధికారంలో ఉండగా జరిగిన అభివృద్ధే తప్ప ఈ వైసీపీ పాలనలో ఒక్క శాతం కూడా పనులు ముందుకు సాగలేదన్నారు. తిరిగి కూటమిని గెలిపించుకోవాలని కోరారు.

## భవన నిర్మాణ కార్మికులతో కన్నా సమావేశం

**సత్తెనపల్లి, మహానాడు:**

సత్తెనపల్లిలో భవన నిర్మాణ కార్మికుల ఆత్మీయ సమావేశం బుధవారం జరిగింది. ముఖ్యఅతిథిగా సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. కార్మికులను మోసం చేసిన ఏకైక ప్రభుత్వం ఉందంటే అది వైకాపా ప్రభుత్వ మాత్రమేనని విమర్శించారు. శ్రమజీవుల రక్తాన్ని పన్నుల రూపంలో, జరిమానాల రూపంలో, పెంచిన రేట్ల రూపంలో, నాసిరకం మద్యం అమ్మకాల రూపంలో జుర్రుకుంటున్న వైసీపీ ప్రభుత్వ దోపిడీ నుంచి వచ్చే ఎన్నికల్లో విముక్తి కావాలని కోరుకుంటూ మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రభుత్వంలో జీవనోపాధి కోల్పోయి కుటుంబం గడుపుకోవడానికి కూడా కష్టమైంది. మళ్లీ కార్మికులు కుటుంబాలతో సంతోషంగా




ఉండాలంటే కూటమితోనే అది సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## ల్యాండ్ టైటిలింగ్‌తో మోసగిస్తే చూస్తూ ఊరుకోం..

- మాఫియాతో ప్రజల్లో జగన్ విశ్వాసం కోల్పోయారు
- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సాధినేని యామినిశర్మ

**విజయవాడ, మహానాడు:**

బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధికార ప్రతినిధి సాధినేని యామిని శర్మ బుధవారం విలేఖరుల సమా వేశంలో మాట్లాడారు. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్యంతో 24/7 శ్రామికుడిలా శ్రమిస్తున్న మోదీ, కార్మికులకు కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వైసీపీ మీద ఏబీసీడీ అక్షరమాలకు అక్షరాలు కూడా సరిపోవట్లేదు. ఏ అంటే అక్రమ ఆస్తులు, బీ అంటే భూబకాసురులు, సీ అంటే కరప్షన్, డీ అంటే దోచుకోవడం దాచుకోవడమేనని తెలిపారు. గడిచిన పదేళ్లలో డీబీటీ ద్వారా మధ్యవర్తులు, దళారుల నుంచి ప్రజలను కాపాడి బీజేపీ పారదర్శక పాలన అందించింది. అందుకే ప్రజలు మోదీని విశ్వసించారు. జగన్ చేసిన ల్యాండ్, శాండ్, లిక్కర్, డ్రగ్ మాఫియా పాలన చూసి ప్రజలు ఆయనపై విశ్వాసం కోల్పోయారు. జగన్ ప్రభుత్వం ప్రభుత్వ భూములే కాకుండా ప్రైవేట్ భూములు కూడా లాక్కున్నారు. ప్రతి వ్యవస్థలో అవినీతి చేశారు.

### ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో మోసం

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో మోసం చట్టం పేరుతో ప్రజలను మోసం చేస్తే కూటమి చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ప్రజలను వంచించడానికి మనసు ఎలా వస్తుంది. ఏపీలో అనుమతులు లేకుండా లక్షల టన్నుల కొద్దీ




ఇసుక తవ్వకాలు చేస్తున్నారు. జాతీయ పర్యావరణ శాఖ ఎన్‌జీటీ 2022లోనే అక్రమ ఇసుకను నిషేధించింది. కానీ జేపీ సంస్థ ఆపలేదు. సుప్రీంకోర్టు కూడా నిన్న రాష్ట్ర ప్రభుత్వానికి మొట్టికాయలు వేసింది . జేపీ అనే సంస్థకు నోటీసులు ఇచ్చినా వారిపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు. ఇసుక ద్వారా అక్రమంగా లక్షల కోట్ల రూపాయలను వైసీపీ నాయకులు సంపాదించుకున్నారన్నారు. నిర్మాణ రంగంలో ఆధారపడి బతుకుతున్న భవన నిర్మాణ కార్మికులను, ప్లంబర్లను, మేస్త్రీలను, ఎలెక్ట్రిషియన్లను సైతం జగన్ ప్రభుత్వం రోడ్డున పడేశారని విమర్శించారు. ప్రశ్నిస్తున్న వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. మేనిఫెస్టోకు బీజేపీ మద్దతు ఉంటుందని తెలిపారు.

## అసంఘటిత కార్మికుల భద్రతకు చర్యలు

- కూటమి మేనిఫెస్టోలో వారి కోసం ప్రత్యేక కార్యక్రమాలు
- ఆటోనగర్‌లో మరిన్ని కొత్త పరిశ్రమలు
- తెనాలి జనసేన అభ్యర్థి నాదెండ్ల మనోహర్

**తెనాలి, మహానాడు:**

కార్మికుల హక్కుల కోసం అనేక త్యాగాలు చేసిన మహనీయులు ఉన్న ప్రదేశం తెనాలి కావడం గర్వకారణమని జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. మే డేను పురస్కరించు కుని బుధవారం తెనాలి ఆటోనగర్‌లో కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మే డే వేడుకల్లో ఆయన పాల్గొని కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. తొలుత కార్మిక పతాకాన్ని ఎగరవేసి పలువురు కార్మికులను సత్కరించి అభినందించారు. అనంతరం మనోహర్ మాట్లాడుతూ పార్టీల కతీతంగా తెనాలిలో మే డే వేడుకలు నిర్వహించడం హర్షణీయ మన్నారు. ఉమ్మడి మేనిఫెస్టోలో కార్మికులకు సంబంధించిన అంశాలపై సవివరంగా పొందుపరచడం జరిగింద న్నారు. అసంఘటిత కార్మికుల పరిరక్షణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తెనాలిలోని ఇండస్ట్రియ ల్ పార్క్, ఆటోనగర్ ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకున్నట్లు మనోహర్ తెలిపారు. రానున్న రోజుల్లో తెనాలి ప్రాంతంలో మరిన్ని కొత్త పరిశ్రమలు తీసుకునేందుకు కృషి చేయడం జరుగుతుందని వివరించారు.



ఆటోనగర్ ప్రాంతంలో ఫస్ట్ ఎయిడ్ సెంటర్, అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. గుంటూరు ఎంపీ అభ్యర్థి పెమ్మ సాని చంద్రశేఖర్ సతీమణి శ్రీరత్న మాట్లాడుతూ సమాజంలో కార్మికుల పాత్ర ఎంతో ప్రాధాన్యత కలిగిందన్నారు. కార్మికుల సంరక్షణ కోసం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చర్య లు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్మిక సంఘ నాయకులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మికుల పొట్టకొట్టిన జగన్

- ఐదేళ్లలో వారి సమస్యలు విన్న పాపాన పోలేదు
- కూటమి రాగానే వారికి న్యాయం చేస్తాం
- మే డే వేడుకల్లో వినుకొండ టీడీపీ అభ్యర్థి జి.వి.ఆంజనేయులు

**వినుకొండ, మహానాడు:**

రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని రీతిలో జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో కార్మికలోకం పొట్టకొట్టారని వినుకొండ టీడీపీ అభ్యర్థి జి.వి.ఆంజనేయులు విమర్శించారు. ఎన్నికలకు ముందు ఒకట్రెండు హామీలపై కంటితుడుపు చర్యలు తప్ప గడిచిన ఐదేళ్లలో ఎప్పుడూ కార్మిక నాయకులను పిలిచి వారి కష్టనష్టాలు విన్న పాపాన కూడా పోలేదని దుయ్యబట్టారు. బుధవారం వినుకొండ మున్సిపల్ కార్యాలయం వద్ద మే డే వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్మిక పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని కార్మికులకు మే డే శు భాకాంక్షలు తెలిపారు. జగన్ ఐదేళ్లలో ఒక్కసారే వేతనాలు పెంచారన్నారు. కొన్ని శాఖల్లో ఉద్యోగులకు 3 నెలలకు ఒకసారి కూడా జీతాలు వేయలేని దుస్థితి ఉందన్నారు. ఒప్పంద పొరుగుసేవల సిబ్బందిని పథకాలకు అనర్హులను చేసి అన్యాయం చేశారన్నారు. కూటమి మేనిఫెస్టోలో పెట్టిన విధంగా తమ ప్రభుత్వం రాగానే వారికి పథకాలు పునరుద్ధరిస్తామని తెలిపారు. కార్మికులకు ఇస్తున్న రూ.15 వేలు కుటుంబ ఖర్చులకే సరిపోవని ఇక పిల్లలనెలా చదివిస్తారని వాపోయారు. అందుకే జీతాలు పెంచే బాధ్యత కూడా తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రమాద బీమా కింద కార్మికులకు రూ.10 లక్షల ఇవ్వాలని వారి తరఫున



చంద్రబాబును కోరతానని మాట ఇచ్చారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి ఏడాదికి రూ.15 వేలు అందిస్తామన్నారు. ఉద్యోగ విరమణ చేసిన కార్మికులకు నెలకు రూ.4 వేల పింఛన్ వచ్చేలా చూస్తామన్నారు. కొవిడ్ సమయంలో పారిశుధ్య కార్మికులు ప్రాణాలు సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించిన తీరు మరవలేనిదని అన్నారు. ఆ సమయంలో ఆస్పత్రిలో రోగులు, వారి తరఫున వచ్చే కుటుంబసభ్యులకు శివశక్తి ఫౌండేషన్ తరఫున భోజనాలు పెడుతుంటే వాటిని పంచకుండా తీసుకెళ్లి పోలీస్‌స్టేషన్‌లో పెట్టించిన దుర్మార్గుడు బొల్లా అన్నారు. ఉచితమందుల పంపిణీ కూడా అడ్డుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లు లేని మున్సిపల్ కార్మికులకు మున్సిపల్ వర్కర్స్‌కు కాలనీ ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చారు.

### గోకవరం సంత మార్కెట్‌కు
## పూర్వవైభవం తీసుకువస్తా..

- జగ్గంపేట టీడీపీ అభ్యర్థి జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట, మహానాడు:**

దశాబ్దాల ఘన చరిత్ర కలిగిన గోకవరం సంత మార్కెట్‌ను అధ్వాన స్థితికి తీసుకొచ్చిన ఘనత వైసీపీకే దక్కుతుందని జగ్గంపేట కూటమి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ అన్నారు. బుధవారం సాయంత్రం గోకవరంలో అశే ష జనవాహినితో మహిళల హారతులు, నీరాజనాలతో ఆయన ఎన్నికల ప్రచార రోడ్ షో జోరుగా సాగింది. జగ్గంపేట శాసనసభకు సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని, అదేవిధంగా కాకినాడ పార్లమెంటుకు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్‌కు గాజు గ్లాస్‌కు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఏజెన్సీ ముఖద్వారమైన గోకవరం సంత మార్కెట్‌ను కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పూర్తిగా ప్రభుత్వం బాధ్యత తీసుకుని చిరు వ్యాపారులపై భారం పడకుండా చూస్తామని చెప్పారు. ప్రజలకు అన్ని సౌకర్యాలతో మార్కెట్‌కు పూర్వవైభవాన్ని తీసుకువస్తామని హామీ ఇచ్చారు.



జగన్ పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేశాడని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డివి నవరత్నాలు కావు...గులక రాళ్లు

- గుంటూరు పశ్చిమ టీడీపీ అభ్యర్థి గల్లా మాధవి

**గుంటూరు:**

జగన్ రెడ్డి ప్రవేశపెట్టింది నవరత్నాలు కావని “గులక రాళ్లు” అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గల్లా మాధవి ఎద్దేవా చేశారు. మంగళవారం 33వ డివిజన్ లక్ష్మీపురంలో టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్నతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలతో మమేక మవుతూ ముందు కుసాగారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం టీడీపీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



జనం గుండె చప్పుడు
# మహానాడు
8
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 02, మే 2024

## జనసేన పోటీ చేయని స్థానాల్లో
# గాజు గ్లాసును ఫ్రీజ్ చేయాలి

- అటువంటి చోట్ల ఆ గుర్తును ఎవరికీ కేటాయించొద్దు
- హైకోర్టు ఆదేశాలను ఎన్నికల కమిషన్ తప్పుగా అర్థం చేసుకుంది
- ఓటర్లను బెదిరిస్తున్న విశాఖ మాజీ ఎంపీ,
- ఉదయగిరి వైసీపీ అభ్యర్థిపై చర్యలు తీసుకోవాలి
- అనంతపురం డీఎస్పీ వీరరాఘవరెడ్డిని
- ఎన్నికల విధుల నుంచి తప్పించాలి
- ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిపించాలి
- ఎన్నికల ప్రధానాధికారికి టీడీపీ నేత వర్ల రామయ్య ఫిర్యాదు

**మంగళగిరి, మహానాడు:**
హైకోర్టు ఆదేశాలనుసారం జనసేన పార్టీ పోటీ చేయని స్థానాల్లో గాజు గ్లాసు గుర్తును మరెవరికీ కేటాయిం చకుండా ఫ్రీజ్ చేయాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య బుధవారం అమరావతిలోని సచివా లయంలో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్‌కుమార్ మీనాను కలిసి ఫిర్యాదు చేశారు. గాజు గ్లాసు గుర్తుపై హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను ఎన్నికల కమిషన్ తప్పుగా అర్థం చేసుకుందన్నారు. ఓటర్లపై బెదిరింపులకు పాల్ప డుతున్న విశాఖ ఎంపీ ఎం.వి.వి. సత్యనారాయణ, ఉదయగిరి అసెంబ్లీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డిలపై చర్యలు తీసుకోవాలని కోరారు. అధికార వైసీపీ నాయకులకు అండగా ఉంటూ అనంతపురం ఎమ్మెల్యేకు తొత్తు లా వ్యవహరిస్తున్న డీఎస్పీ వీరరాఘవరెడ్డిని ఎన్నికల విధుల నుంచి తప్పించాలని ఫిర్యాదు చేశారు. ప్రశాంత మైన వాతావరణంలో ఎన్నికలు జరిగితే వైసీపీ నాయకులు పెట్టె బేడా సర్దుకుని శంకరగిరి మాన్యాలకు పోవడం ఖాయమని స్పష్టం చేశారు.

**గాజు గ్లాసు గుర్తును ఫ్రీజ్ చేయాలి...**

జనసేన పార్టీ గాజు గ్లాసు గుర్తుపై హైకోర్టు ఇచ్చిన తీర్పును ఎన్నికల సంఘం తప్పుగా అర్థం చేసుకుంది. ఎక్కడైతే జనసేన పార్టీ పార్లమెంటుకు పోటీ చేస్తుందో ఆ పార్లమెంటు పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులెవరికీ గాజు గ్లాసు గుర్తు కేటాయించకూడదని హైకోర్టు ఆదేశాలి చ్చింది. ఒక పార్లమెంటు పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ స్థానాల్లో ఒక్క స్థానంలో అయినా జనసేన పార్టీ పోటీ చేస్తున్నట్లయితే మిగిలిన ఆరు స్థానాలతో పాటు పార్లమెంటుకు పోటీ చేస్తున్న అభ్యర్థులకు కూడా గాజు గ్లాసు గుర్తు కేటాయించకూడదని హైకోర్టు స్పష్టంగా చెప్పింది. కానీ ఎన్నికల సంఘం మాత్రం కోర్టు ఆదేశాలను తప్పుగా అర్థం చేసుకుని జనసేన పోటీ చేయని ఏ స్థానంలో అయినా గాజు గ్లాసు గుర్తును ఎవరైనా కోరితే ఇస్తామని ఎన్నికల కమిషన్ చెబు తోంది. ఈ విధానం సరైనది కాదు. మా అభ్యర్థనలను ఎన్నికల కమిషన్ అర్థం చేసుకోవడం లేదు. కూటమి విజ యాన్ని ఆపాలని కొందరు ప్రయత్నిస్తున్నారు. తప్పని పరిస్థితుల్లో మేము కోర్టుకు వెళ్లాల్సి వస్తోంది.

**పోలీసు అధికారిగా డీఎస్పీ వీరరాఘవరెడ్డి అనర్హుడు...**

అనంతపురంలో పనిచేస్తున్న డీఎస్పీ జి.వీరరాఘవరెడ్డి అధికార పార్టీ నాయకులకు అనుకూలంగా ఏకపక్షంగా వ్యవహరిస్తు



న్నారు. ఎమ్మెల్యేకు బంధువవ్వడంతో వైసీపీకి ఓటు వేయండని బహిరంగంగా ప్రచారాలు చేస్తు న్నారు. ఈ రకంగా డీఎస్పీ వ్యవహరిస్తుంటే స్థానిక ఎన్నికల అధికారులు ఏమి చేస్తున్నారో తెలయడం లేదు. అతను పోలీసు అధికారిగా ఉండడానికి అనర్హుడు. ఎన్నికల విధుల్లో అతను ఉండకుండా తక్షణమే అతన్ని బదిలీ చేయాలి.

**వైసీపీ నాయకులపై కేసు నమోదు చేయాలి...**

విశాఖ ఎంపీ ఎం.వి.వి.సత్యనారాయణ నోటికి అదుపు లేకుండా మాట్లాడుతున్నాడు. ఏదోరకంగా తిరిగి అధికారం లోకి రావాలని అసత్య ప్రచారాలు చేస్తున్నాడు. అతనిపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశాం. ఉదయగిరి నియోజకవర్గంలో ఎవరైనా తెలుగుదేశం పార్టీకి ఓటు వేస్తే ఊరినుంచి బహిష్కరి స్తామంటూ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. అతనిపై వెంటనే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి. ఇటువంటి పనికిరాని చెత్తంతా వైసీపీలోనే ఉంది. ఓటర్లపై బెది రింపులకు పాల్పడుతున్న వారిని అరెస్ట్ చేసి ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేస్తున్నాం.

**వైసీపీ మ్యానిఫెస్టోను ప్రజలు నమ్మడం లేదు...**

వైసీపీ నాయకులు ఎన్ని అడ్డ దారులు తొక్కినా ప్రజలు వారి మాయలో పడడం లేదు. ఎన్డీఏ కూటమిని ప్రజలు కోరు కుంటున్నారు. ఐదేళ్ల జగన్ అబద్ధపు పాలనకు చరమగీతం పాడేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఇకనైనా జగన్ రెడ్డి పద్ధతిని మార్చుకుని ధైర్యంగా ప్రజాక్షేత్రంలో మాతో తలపడాలి. కూటమి మేనిఫెస్టోను అన్ని వర్గాల ప్రజలు అభినందించారు. వైసీపీ మ్యానిఫెస్టోను ఎవ్వరూ నమ్మడం లేదన్నారు.



పిఠాపురం: టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్, బీజేపీ ముఖ్య నేతలు కలిసి విడుదల చేసిన మేనిఫెస్టోకు పిఠాపురంలోని ఆలయంలో పూజలు చేయిస్తున్న టీడీపీ నేత వర్మ



వినుకొండ పురపాలక సంఘం కార్యాలయంలో పనిచేస్తున్న కార్మికులకు వినుకొండ టీడీపీ అభ్యర్థి జి.వి.ఆంజనేయులు మే డే సందర్భంగా కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట కూటమి నాయకులు ఉన్నారు.

# తూర్పు నియోజకవర్గ అభ్యర్థిని గెలిపించుకుంటాం

- టీడీపీ గుంటూరు నగర అధ్యక్షుడు దేగల ప్రభాకర్

**గుంటూరు, మహానాడు:**
కాపుల సత్తా చూపించి తూర్పు నియోజకవర్గ అభ్యర్థి నసీర్‌ను అఖండ మెజారిటీతో గెలిపిస్తామని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షుడు దేగల ప్రభాకర్ అన్నారు. దేగల ప్రభాకర్ ఆధ్వర్యంలో బుధవారం అర్బన్ టీడీపీ కార్యాలయంలో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీ కాపు నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తూర్పు ఉమ్మడి అభ్యర్థి నసీర్ హాజరయ్యారు. తూర్పు నియోజకవర్గంలో నసీర్ గెలుపుపై సమావే శంలో కూటమి పార్టీ కాపు నాయకులూ చర్చించారు. వచ్చే ఆదివారం పొన్నూరు రోడ్డులోని బీ కన్వెన్షన్‌లో తూర్పు నియోజకవర్గ కూటమి కాపు నాయకుల సమావేశం నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సందర్భంగా దేగల ప్రభాకర్ మాట్లాడుతూ కాపు సోదరులు కలిసి కట్టుగా విజయానికి కృషిచేయాలని కోరారు. నసీర్ మాట్లాడుతూ కాపుల సంక్షేమానికి తన సహకారం ఉంటుందని తెలిపారు. కాపు భవనాలకు, హాస్టళ్ల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో జనసేన మహిళా నాయకురాలు



పాకనాటి రమాదేవి, బీజేపీ నాయకులు శనక్కాయల ఉమాశంకర్, యర్రగోపు నాగేశ్వరరావు, కార్పొరేటర్ పోతురాజు సమత, బిట్రగుంట మల్లిక, మేకల రవీంద్ర, కొలగని సుబ్బారావు, జాడ సురేష్, శేఖర్, ఐలా శ్రీను, పోతురాజు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌కు ఈసీ షాక్

- ఎన్నికల ప్రచారంపై రెండురోజుల నిషేధం
- ఈసీకి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ఇది కాంగ్రెస్-బీజేపీ కుట్ర అని కేసీఆర్ ఆరోపణ

**హైదరాబాద్, మహానాడు:**
ఎన్నికల వేళ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు షాక్ తగిలింది. ఆయన ప్రచారంపై ఎన్నికల కమిషన్ నిషేధం విధించింది. 48 గంటల పాటు ఆయన ప్రచారంపై నిషేధం విధించింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. ఎన్నికల ప్రచారంలో అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆయన ప్రచారంపై నిషేధం విధించినట్లు ఈసీ పేర్కొంది.

**ఇది కాంగ్రెస్-బీజేపీ కుట్ర: కేసీఆర్**

తాను ఎన్నికల ప్రచారం చేయడాన్ని నిషేధం విధించడంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పందించారు. ఎన్నికల కమిషన్, 48




గంటలు తన ప్రచారాన్ని నిషేధించిందని.. బీఆర్ఎస్ కార్యకర్తలు 96 గంటలు అవిశ్రాంతంగా పని చేస్తారని అన్నారు. ఇదంతా కాంగ్రెస్-బీజేపీ పన్నిన కుట్ర అని ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు అరచేతిలో వైకుంఠం చూపించి, అడ్డమైన హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని కేసీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో ఒక్క ఉచిత బస్సు తప్ప ఏదీ నెరవేర్చలేదన్నారు.

ఉచిత బస్సుతో ఆటో కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. ప్రజా సమస్యలు ఎత్తి చూపిన తనపై.. ఎన్నికల కమిషన్ తనను ప్రచారం నిర్వహించకుండా 48 గంటలు నిషేధం విధించిందని.. అడ్డగోలుగా మాట్లాడిన రేవంత్‌పై మాత్రం ఎలాంటి నిషేధం లేదన్నారు.





# వివేకా ఆత్మ ఘోషిస్తోంది...

- అవినాష్‌రెడ్డి నిందితుడు...
- జగన్ కొమ్ము కాస్తున్నాడు
- అన్యాయం వైపు నిలబడ్డాడు
- పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలారెడ్డి

**బద్వేల్, మహానాడు:**
బద్వేల్ నియోజకవర్గం బి.కోడూరు మండలంలో కడప ఎంపీ అభ్యర్థి, పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలారెడ్డి బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా బహిరంగ సభలో ప్రసంగిం చారు. జగన్ వైఎస్ కొడుకు.. ఆయన ఆశయాలు నిలబెడతాడనుకున్నా..ఆయన కోసం 3200 కి.మీ పాదయాత్ర చేశా. ఈరోజు ఎందుకు జగన్‌ను ఎదిరించి వ్యతిరేకంగా నిలబడ్డానో ఆలోచన చేయాలని కోరారు. వైఎస్ వివేకా ఆత్మ ఇంకా ఘోషిస్తోంది. న్యాయం కోసం ఆయన ఆత్మ పరితపిస్తుంది. అన్యాయంగా వివేకాను పొట్టన పెట్టుకున్నారు. ఎవరు చంపారో.. చంపించారో అందరికీ తెలుసు. అవినాష్ రెడ్డి నిందితుడు అని అందరికీ తెలుసు. సీబీఐ సాక్ష్యాధారాలు చూపించింది. అయినా జగన్ నిందితుల పక్షాన నిలబడ్డాడు. అన్యాయం వైపు జగన్ నిలబడ్డాడు. రూ.40 కోట్ల సుపారి మాట్లాడుకున్నట్లు...రూ.5 కోట్లు అడ్వాన్స్ కూడా ఇచ్చినట్లు సాక్ష్యాలు ఉన్నాయి. అయినా నిందితుడికి మళ్లీ సీట్ ఇచ్చారు. నిందితులను మళ్లీ చట్టసభలకు పంపాలని చూస్తున్నారు. ఇది అన్యాయం..అధర్మం. నేను పులి బిడ్డ... అన్యాయాన్ని ఎదిరించేందుకు పోటీ చేస్తున్నా. ఇది ధర్మానికి, అధర్మానికి జరుగుతున్న యుద్ధం. న్యాయానికి, అన్యాయానికి మధ్య జరుగుతున్న యుద్ధం. కడప ప్రజలు ఎటువైపు నిలబడతారో ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు.

# మాదిగలను దగా చేసిన ఏకైక పాలకుడు జగన్

- తెలుగుదేశంతోనే వారికి సామాజిక న్యాయం
- నరసరావుపేట టీడీపీ అభ్యర్థి చదలవాడ అరవిందబాబు
- మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం

**నరసరావుపేట, మహానాడు:**
చరిత్రలో మాదిగలను దగా చేసిన ఏకైక పాలకుడు జగన్ రెడ్డి మాత్రమేనని నరసరావుపేట టీడీపీ అభ్యర్థి చదలవాడ అరవింద బాబు అన్నారు. నరసరావుపేట జమిందార్ ఫంక్షన్ హాలు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వ ర్యంలో బుధవారం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాదిగలను కుటుంబ సభ్యులుగా గుర్తించి ఎల్లవేళలా అండగా నిలిచిన నాయకుడు చంద్రబాబు మాత్రమేనన్నారు. కానీ, జగన్‌రెడ్డి మాత్రం దళితుల్ని చంపిన వారిని వెంటేసుకుని తిరుగుతు న్నాడన్నారని ధ్వజ మెత్తారు. మాస్కులు అడిగినందుకు సుధాకర్‌ను వేధించి హింసించారన్నారు. డాక్టర్ అనితా రాణిని వేధించారు..డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని హత్య చేసి డోర్ డెలివరీ చేసిన అనంతబాబును వెంటేసుకుని తిరుగుతున్నాడు. దళితుల్లోని ఏ వర్గానికీ నష్టం జరగకుండా జిల్లాల వారీగా వర్గీకరణ చేస్తామని చెప్పిన దమ్మున్న పార్టీ తెలుగుదేశం మాత్రమేనన్నారు. ఇప్పటికే డప్పు కళా కారులు, చర్మకారులకు 50 ఏళ్లకే పెన్షన్ అమలు చేస్తున్నామని, భవిష్యత్తులో అందరికీ అమలు చేస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నాం. అదే సమయంలో




బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేసి దళితులకు న్యాయం చేస్తామని వివరించారు.

ఈ సమావేశంలో సమావేశంలో ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలు, మందకృష్ణ మాదిగ, గోనుగుంట్ల కోటేశ్వరరావు, కపిలవాయి విజయ్‌కుమార్, కొట్ట కిరణ్, చిన్నపరెడ్డి, బీసీ నాయకులు బదుగుల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఫేక్ వీడియోల వెనుక ఎవరున్నారో రేవంత్ చెప్పాలి

- కాంగ్రెస్ కార్యాలయం నుంచే వీడియోలు
- రిజర్వేషన్లపై గత చరిత్ర తెలుసుకుని మాట్లాడు
- బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్

**హైదరాబాద్, మహానాడు**
కేంద్రంలో మూడోసారి బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను రద్దు చేస్తుందంటూ కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారంపై బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ మండిపడ్డారు. జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరని తెలిపారు. రిజర్వేషన్లపై కాంగ్రెస్ చేస్తున్న అవాస్తవ ప్రచారంలో ఆర్ఎస్ఎస్‌ను లాగడంపైనా ఫైరయ్యారు. దీనిపై ఆర్ఎస్ఎస్ చీఫ్ స్వయంగా తాము రాజ్యాంగ రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదని స్పష్టత ఇచ్చారని గుర్తుచేశారు. పదేళ్ల ప్రధాని మోదీ పాలనపై విమర్శలు చేసేందుకు అవకాశం లేక కాంగ్రెస్ సర్కార్ అబద్ధాలు చెప్పి బురదజల్లే ప్రయత్నం చేస్తుందని తెలిపారు. రేవంత్ రెడ్డి సీఎం స్థాయికి తగ్గట్లు వ్యవహరించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటమి భయంతో ఫేక్ వీడియోలు తయారు చేసి తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దీనిపై రేవంత్ రెడ్డి ప్రధాని మోదీకి, ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నెహ్రూ నుంచి రాహుల్‌గాంధీ వరకు రాజ్యాంగం పట్ల వ్యవహరించిన తీరును రేవంత్ రెడ్డి గుర్తుచేసుకోవాలని హితవుపలికారు. అమిత్‌షాపై మార్ఫింగ్ వీడియోలు చేస్తున్నారంటే దీని వెనుక ఎవరున్నారో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. స్వయంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండే ఈ వీడియోలు బయటకు వచ్చాయి. అంబేద్కర్ దూరదృష్టితో మతపరమైన రిజర్వేషన్లను రాజ్యాంగంలో పొందుపర్చలేదు. సామాజిక వివక్షకు గురైన ఎస్సీ, బీసీ, ఎస్టీలకు మాత్రమే రిజర్వేషన్లు కొనసాగాలని ప్రతిపాదిస్తే దానికి కాంగ్రెస్ నాయకులు తూట్లు పొడిచారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రయోగశాలగా మార్చి అనంతరాం కమిషన్ సూచనమేరకు సామాజికంగా వెనకబడ్డ ముస్లింలను బీసీలో చేర్చినప్పటికీ కూడా 2004, 2009లో భారీ మెజారిటీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ-ఈ గ్రూపును క్రియేట్ చేసి 14 ముస్లిం సామాజికవర్గాలను చేర్చి 4 శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. ఎస్సీ, బీసీ, ఎస్టీలకు దక్కాల్సిన వాటాను ముస్లింలకు కల్పించడం మతపరమైన రిజర్వేషన్ కాదా? విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో బీసీలు నష్టపోతున్న విషయం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు.



**బీఆర్ఎస్, కాంగ్రెస్ డ్రామాలు**

స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఉంటే బీఆర్ఎస్ ప్రభుత్వం దానిని కుదించి 18 శాతానికి తగ్గిస్తే నోరువిప్పని కాంగ్రెస్ ఇప్పుడు రిజర్వేషన్ల గురించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు వ్యవహరించే తీరు అమాయక బీసీలను మోసం చేయడమేనన్నారు. కేటగిరి-2బీ కింద కర్ణాటకలో ముస్లింలను బీసీ జాబితాలో చేర్చారు. ఓటు బ్యాంకు రాజకీయాలు, మైనారిటీల బుజ్జగింపు చర్యలో భాగంగా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో ముస్లింలను బీసీ జాబితాలో చేర్చుతున్నారన్నారు. బీఆర్ఎస్ చేసిన అవినీతిని కక్కిస్తామని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్‌రెడ్డి చెప్పారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మెతకవైఖరి అవలంబిస్తున్నారు. ఓటుకు నోటు కేసు ముందుకు పోదు..కాళేశ్వరం ఫైళ్లు ముందుకు కదలవు.

బీఆర్ఎస్ నాయకులు ఆమ్ ఆద్మీ పార్టీతో చేతులు కలిపి వాటా పంచుకున్నారు. రెండు పార్టీల నాయకులు శిక్ష అనుభ విస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని దోషిగా నిలబెట్టడానికి ప్రజలు ఓటు అనే అస్త్రాన్ని ఉపయోగించ బోతున్నారు. తెలంగాణలో బీజేపీ అత్యధిక స్థానాల్లో గెలవబోతోంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు పరాభవం తప్పదని స్పష్టం చేశారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

9

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 02, మే 2024

# ప్రజల ఆశలను నాశనం చేసిన వ్యక్తి జగన్ రెడ్డి

**ఓటు అడగటానికి వచ్చిన వైకాపా నాయకులను నిలదీయండి**

**ఒక మసీదుకు సాయం చేయని వ్యక్తి జగన్.**

**గుంటూరులో జగన్ రెడ్డి ఒక్క రోడ్డుపైన తట్టడు మట్టి వేశాడా?**

**జగన్ రెడ్డి ఒక విధ్వంసకారుడు. అహంకారి. దోపిడీదారుడు:**

**జగన్ రెడ్డి లాండ్ గ్రాబింగ్ యాక్టు రద్దుపై రెండో సంతకం చేస్తా**

**మార్ఫింగ్‌లు చేసి నేను అనని మాటలను అన్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారు**

**తెలుగు గడ్డపై పుట్టిన ప్రతీ ఒక్కరు నా కుటుంబ సభ్యులే**

**స్కూలు బిల్డింగులకు వైకాపా రంగులు వేస్తే చదువు వస్తుందా?**

**గంజాయిపై చూపిన శ్రద్ధ అభివృద్ధిపై చూపి ఉంటే రాష్ట్రం బాగుపడేది**

**గుంటూరు ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు**

**గుంటూరు:**

ఈరోజు గుంటూరు మిరపకాయ సత్తా ఏంటో చూపించారు. గుంటూరు ర్యాలీ అదుర్స్. మీ జోష్ చూస్తే...చాలా సంతోషంగా ఉంది. ఐదేళ్లు మీరు పడిన బాధలు, ఇబ్బందులతో మీరందరు రోడ్డుపైకి వచ్చారు. చిన్నపిల్లలను తండ్రులు భుజాలు పైకి ఎక్కించుకుని వచ్చి ఆ బిడ్డల బాధ్యతను నాకప్పగించారు. ఒకసారి నాయకుడిపై నమ్మకం పోతే దాన్ని మరలా సాధించలేరు. ఆడబిడ్డలు మగవారికి ఏమాత్రం తీసిపోకుండా పోటీ పడి నడిచారు. మీమల్ని చూస్తే సైకో పార్టీకి డిపాజిట్లు కూడా రావు. మీకు మేడే శుభాకాంక్షలు.

**అమరావతిని విధ్వంసం చేసి ప్రజల ఆశలను నాశనం చేసిన వ్యక్తి జగన్ రెడ్డి:**

గుంటూరు అమరావతి రాజధానిలో భాగం. హైదరాబాద్, సికింద్రాబాద్ లకు తోడుగా సైబరాబాద్ ను నిర్మించి ఒక మహానగరానికి శ్రీకారం చుట్టాను. సైకో జగన్ రెడ్డి ఇక్కడ అధికారంలోకి రాకుండా ఉండి ఉంటే గుంటూరు ఎక్కడో ఉండేది. హైదరాబాద్ ఔటర్ రింగురోడ్డు కేవలం 163 కి.మీ మాత్రమే... కానీ, అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు 180 కి.మీ. నా కలలను దుర్మార్గుడు నాశనం చేశాడు.

హైదరాబాద్‌లో ప్రభుత్వం భూములు ఉంటే నిర్మాణాలు



చేశాం, రోడ్లు వేశాం. అమరావతిలో చాలా విలువైన భూమి. ల్యాండ్ పూలింగ్ ద్వారా రైతులనే రాజధాని నిర్మాణంలో భాగస్వామ్యం చేశాం. 29 వేల మంది రైతులు ముందుకొచ్చి 33 వేల ఎకరాలు భూములిచ్చారు. అమరావతిలో రూపాయి ఖర్చులేకుండా రాజధాని ప్రారంభించిన పార్టీ తెలుగుదేశం. అభివృద్ధి చేసిన తర్వాత వారికి వెయ్యి గజాలు ఇచ్చాం. కమర్షియల్ ల్యాండ్ కోసం 250 నుంచి 300 గజాలు ఇచ్చాం. మిగిలింది 3500 చ.అ రోడ్లు, అమరావతి నిర్మాణానికి ఉపయోగించాం.

**ఓటు అడగటానికి వచ్చిన వైకాపా నాయకులను నిలదీయండి**

2019లో మీ భూమి విలువ..ఇప్పుడు మీ భూమి విలువ ఎంత? మీ భూమి విలువ తగ్గిందా లేదా? మీ ఇంటి బాడుగలకు నేడు డిమాండ్ ఉందా? మీ కొనుగోలు శక్తి పెరిగిందా? మీకు అమరావతి రాజధాని కావాలా వద్దా? అమరావతి రాజధాని కావాలంటే సైకోకు ఓటు వేయకూడదు. సైకోపై మీకు కోపం ఉంటే బయటకు రావాలి. ఇక్కడ ఇంకా వైకాపాలో తిరుగుతున్నారు. వైసీపీ కోసం ఓటు అడగటానికి వచ్చిన వాళ్లను మీరు ప్రశ్నించాలి. మీ సైకో కారణంగా మా జీవితాలను నాశనం అయ్యాయని ప్రశ్నించాలి. అమరావతిని నాశనం చేసిన రోజే మీరు ప్రశ్నించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు.

**ఒక మసీదుకు సాయం చేయని వ్యక్తి జగన్.**

2019 కంటే ఈ ఐదేళ్లలో మీ జీవన ప్రమాణాలు పెరిగాయా? మీ పిల్లలకు ఉద్యోగాలు వచ్చాయా? రైతులకు గిట్టుబాటు ధర వచ్చిందా? ఆడబిడ్డలు నిత్యవసర వస్తువులు కొనే పరిస్థితిలో ఉన్నారా? ముస్లిం సోదరులకు దుల్హన్, విదేశీ విద్య, రంజాన్ తోఫా వచ్చిందా? మరి జగన్ కు ఎందుకు ఓటు వేయాలి. బీజేపీతో కలిశామని దుష్ప్రచారం చేస్తున్నాడు. బీజేపీతో 2014 లోనే కలిశాం. హైదరాబాద్ లో ముస్లింల కోసం హజ్ హౌస్ కట్టాం. అప్పుడే ఉర్దూ యూనివర్శిటీ కట్టాం. ఫైనాన్స్ కార్పొరేషన్ పెట్టాం.

ఏపీలో కర్నూలులో మరలా ఫైనాన్స్ కార్పొరేషన్ నేనే పెట్టాను. కర్నూలు, కడపలో హజ్ హౌస్ లు కట్టాం. ముస్లిం సోదరులకు, మౌజం, ఇమామ్ లకు గౌరవ వేతనం ఇచ్చిన పార్టీ తెలుగుదేశం. మసీదులకు ఆర్థిక సాయం చేశాం. ఒక్క ముస్లిం సోదరుడికి ఇబ్బందులు లేకుండా పాలన చేశాం. ముస్లింల 4 శాతం రిజర్వేషన్లను రక్షించడానికి సుప్రీంకోర్టులో నాయాయ వాదులను పెట్టి వారికి కోసం పోరాడిన పార్టీ తెలుగుదేశం.



తెలుగుదేశం అధికారంలోకి వస్తే మసీదులు కూలిపోతాయని సైకో దుష్ప్రచారం చేస్తున్నాడు. ఏనాడైనా జరిగిందా అని అడుగుతున్నా? ఈ నియోజకవర్గంలో ముస్లింలు ఎక్కువ మంది ఉన్నారు. గుంటూరు చుట్టుప్రక్కల ఎక్కువగా ఉన్నదీ ముస్లింలే. విశాఖకు రాజధాని తీసుకుపోతానని అంటున్నాడు.

ఒక మసీదుకు సాయం చేయని వ్యక్తి జగన్. నేను మీటింగులు పెట్టి అడిగే వరకు మౌజంలకు, ఇమామ్ లకు గౌరవ వేతనం ఇవ్వలేదు జగన్ రెడ్డి. అందుకే చాలా స్పష్టంగా హామీ ఇస్తున్నా..ముస్లింలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తాం. ముఖ్య పట్టణాల్లో ఈద్గాలకు, ఖబరస్తాన్ లకు స్థలాలు కేటాయిస్తాం. హజ్ యాత్రకు లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేస్తాం. నూర్‌బాషా కార్పొరేషన్ పెట్టి ఏడాదికి వంద కోట్లు ఆర్థిక సాయం చేస్తాం. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ల ద్వారా రూ.5 లక్షల వరకు వడ్డీలేని రుణాలు ఇచ్చే బాధ్యత నాది. ఇమామ్, మౌజం 10, 5 వేలు గౌరవ వేతనం ఇస్తాం. అర్హత ఉన్న ఇమామ్ లను ప్రభుత్వ ఖాజీలుగా నియమిస్తాం. మసీదుల నిర్వహణకు ప్రతీ నెల 5 వేలు ఇస్తాం. 4శాతం ముస్లిం రిజర్వేషన్లు కాపాడే బాధ్యత నాది.

**గుంటూరులో జగన్ రెడ్డి ఒక్క రోడ్డుపైన తట్టడు మట్టి వేశాడా?**


గుంటూరులోని ప్రతి ఇంటికి పట్టా ఇస్తాం. ఇంటి జాగా లేని వారికి జాగా ఇస్తాం. టిడ్కో ఇళ్లను పూర్తి చేసి ఉచితంగా లబ్ధిదారులకు ఇస్తాం. గుంటూరులో రోడ్లు బాగున్నాయా అని అడుగుతున్నా. కనీసం గుంటూరు పట్టణంలోనైనా రోడ్లు బాగున్నాయా? గుంటూరు రోడ్లు చాలా విశాలమైన రోడ్లు. వాటిని బాగు చేస్తే గుంటూరు నగరం చాలా సుందర నగరం అవుతుంది. జగన్ రెడ్డి ఒక్క రోడ్డునైనా బాగు చేశాడా అని అడుగుతున్నా? మొత్తం భ్రష్టుపట్టించారు. డ్రైనేజీల్లో పూడికలు తీయలేదు. కూటమి ప్రభుత్వం వస్తానే గ్రామాల నుంచి మండల హెడ్ క్వాటర్ కు, మండలం నుంచి జిల్లా కేంద్రాలకు మళ్లీ పూర్తిగా రోడ్లు వేసే బాధ్యత నాది. పోర్టులకు, ఎయిర్ పోర్టులకు వరల్డ్ క్లాస్ రోడ్లు వేస్తాం.

**జగన్ రెడ్డి ఒక విధ్వంసకారుడు. అహంకారి. దోపిడీదారుడు:**

కూటమి ఎన్నికల మ్యానిఫెస్టో ప్రజాగళం తీసుకొస్తే.. సైకో కూడా ఒక మ్యానిఫెస్టో తీసుకొచ్చాడు. జగన్ రెడ్డి ఒక విధ్వంసకారుడు. ఒక అహంకారి. ఒక దోపిడీదారుడు. రాష్ట్రంలోని సంపదను దోచేశాడు. మద్యం త్రాగేవారిని దోచేశాడు. వారిని తాకట్టు పెట్టాడు. టిడిపి హయాంలో రూ.75 ఉన్న క్వాటర్ బాటిల్ నేడు రూ.200 అయ్యింది. నాడు ఉన్న బ్రాండ్లు నేడు లేవు. ఇప్పుడున్నవన్నీ జే-బ్రాండ్లు. అవన్నీ నాశిరకం బ్రాండ్లు. అవి త్రాగితే ఆరోగ్యం చెడిపోతుంది. మద్యం ఉత్పత్తి, పంపిణీ, సేల్స్ అన్నీ జగన్ రెడ్డే చేస్తాడు. అంటే మనం బలిపశువులం కావాలా?. సైకో పంపే నాశిరకం మద్యం త్రాగి ఆడబిడ్డల తాలిబొట్లు తెగిపోతుంటే మనం ఆయన్ను గొప్ప నాయకుడని పొగడాలా?

**జగన్ రెడ్డి లాండ్ గ్రాబింగ్ యాక్టు రద్దుపై రెండో సంతకం చేస్తా**

ఈ రోజు మీరందరు గుర్తు పెట్టుకోవాలి..జగన్ రెడ్డి ఒక



కొత్త చట్టం తీసుకొచ్చాడు. ఆ చట్టం జగన్ లాండ్ గ్రాబింగ్ యాక్టు. ఆ చట్టం ప్రకారం మీ ఆస్తి మీ పేరుతో ఉండదు. జగన్ మార్చాలనుకుంటే మార్చేస్తాడు. 10/1, అడంగళ్, పట్టాదారు పాస్ పుస్తకాలు ఉండవు. ఎప్పుడో వారసత్వంగా 30, 40 ఏళు నుంచి వస్తున్న 10/1 అడంగల్ రాబోయే రోజుల్లో ఉండవు. కొత్త చట్టంతో పట్టా ఇస్తే..ఆ ఆస్తి జగన్ రెడ్డి పేరుతో ఉంటుంది. మీ ఆస్తిని మీకు అమ్ముకునే హక్కు ఉండదు. ఆయన కొత్తగా ఆస్తి హక్కు ఇస్తాడంట?

మీకు ఆస్తి మీ తాతలు, మీ తండ్రులు ఇచ్చారా..లేక జగన్ రెడ్డి ఇచ్చాడా? మీ ఆస్తి పత్రాలపై ఆయన పోటో వేసుకుని ఆయనేదో దానం చేసినట్లు బిల్డప్ ఇస్తున్నాడు. ఇది న్యాయమా? ఇది సైకో మనస్థత్వం కాదా? భూమి సర్వే చేసి రాళ్లు వేసి ఆ రాళ్లపై ఆయన పోటో వేశాడు. ఇంట్లోని ఆస్తి పత్రాలపై ఆయన పోటోనే చూడాలి...పొలానికి వెళ్లినా ఆయన ముఖమే చూడాలి. అందుకే నేను అడుగుతున్నా..మీ భూమిపై జగన్ రెడ్డి పెత్తనం ఏంటి?

**మార్ఫింగులు చేసి నేను అనని వాటిని అన్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారు**

కంప్యూటర్ లలో మనుషులనే మార్చేస్తున్నారు. నా పేరుతో తప్పుడు వార్తలు పెడుతున్నారు. నేను అనని వాటికి కూడా అన్నట్లు ప్రచారం చేస్తున్నారు. నేను సంతకం పెట్టకపోయినా తప్పుడు సమాచారం రిలీజ్ చేస్తున్నారు. ఇలా మార్ఫింగులు చేసే వారు రేపు అధికారంలోకి వచ్చిన తర్వాత మీ భూమి పత్రాలు మార్ఫింగ్ చేస్తే..మీరెమవుతారు? జగన్ రెడ్డి లాండ్ గ్రాబింగ్ యాక్టు రావడానికి వీలులేదు. రేపు కూటమి ప్రభుత్వం వస్తానే..మొదటి సంతకం మెగా డీఎస్సీపైన పెడితే...రెండో సంతకం జగన్ లాండ్ గ్రాబింగ్ యాక్టు రద్దు పెడతా.

వైసీపీ కార్యకర్త ఒంటిమిట్టలో ఆన్ లైన్ లో భూమి రికార్డు మార్చేశాడు. తిరిగి తిరిగి విసిగిపోయి...లంచాలు ఇచ్చినా పని కాకపోతే ఆత్మహత్య చేసుకుంటే ఆ విషయం తెలుసుకున్న భార్య, కూతురు విషం త్రాగి చనిపోయారు. చనిపోయిన చేనేత కార్మికుడైన సుబ్బారావు ఒక పాప ఉంది. ఆ పాపకు రూ.5 లక్షల ఆర్థిక సాయం చేసి ఆదుకున్నాం. కాపాడుకున్నాం. మీ కార్యకర్త రేపు ఇతరుల భూమి పత్రాలు మార్చరని గ్యారెంటీ ఏమిటి జగన్ రెడ్డి? వైకాపా కార్యకర్తలు మన తలరాతలు మార్చేస్తారు.

ఈ గడ్డపై పుట్టిన ప్రతీ ఒక్కరు తెలుగుజాతే. వారందరు నా కుటుంబ సభ్యులే. అన్ని కులాలు, అన్ని మతాలు, అన్ని ప్రాంతాలు నన్ను ఆదరించారు. నేను కూడా నాజాతిని నిలబెట్టాను. ప్రపపంచ పటంలో పెట్టగలిగాను. ఐటీని అభివృద్ధి చేసి తెలుగువారిని ప్రపంచం మొత్తం పంపించాను. నన్ను అరెస్టు చేసిన రోజు గుంటూరు నేడు మీరు చూపించిన ఆదరణ మాదిరే నాడు ఆడబిడ్డలు నాకోసం బయటకు వచ్చి నిరసన తెలియజేశారు. ఆరోజు పోలీసులు అడ్డుపడ్డా నేడు స్వాగతిస్తున్నారు. ఇప్పుడు పోలీసులు సైకో చేతిలో లేరు. ఎన్నికల కమీషన్ చేతిలో ఉన్నారు. అందుకే మీరు ధైర్యంగా బయటకు రావాలి.

**జగన్ రెడ్డి సైకో పాలనతో ఐదేళ్లు వృధా**



ఇక మనకు టైం లేదు. 12 రోజులే ఉంది. ఆ చిన్న పాప ఎల్లో శారీ కట్టుకుని..రెండు వేళ్లు చూపుతుంది. ఆ బిడ్డ తండ్రీ నా పాప భవిష్యత్తు మీదే చంద్రన్న అని చెబుతున్నాడు. ఇవన్నీ సఫలీకృతం కావాలంటే..మీరంతా మే 13 న చరిత్ర తిరగ రాయాలి. జగన్ రెడ్డికి రాజకీయాలకు అర్హత లేదు. వాలంటీర్ల తమ్ముళ్లు బ్యాండేజీలు కట్టుకుని వచ్చాయి. గులకరాయి, కోడికత్తి డ్రామాలు ఆడేవ్యక్తి జగన్. బాబాయిని గొడ్డలి వేటుతో లేపేసి వేరే వారిపై నిందలు వేసే వ్యక్తి జగన్. నా జీవితంలో ఎప్పుడైనా నేరాలు, ఘోరాలు చేశానా?

నేరాలు చేసేవారని తుంగలో తొక్కాను. వారు బయట తిరిగే పరిస్థితి లేకుండా చేశాను. ప్రభుత్వం అంటే ప్రజల ఆస్తులు



కాపాడాలి. ఆడబిడ్డలకు రక్షణ కల్పించాలి. ఐదు సంవత్సరాలు కాలాన్ని వృధా చేసుకున్నాం. అందుకే నేడు సూపర్ సిక్స్ తీసుకొచ్చాం. తెలుగుదేశం కుటుంబ సభ్యులు ఒకవైపు, రెండో వైపు జనసేనికులు ఉన్నారు. పవన్ కళ్యాణ్ ఈ రాష్ట్రం బాగుండాలని, యువత భవిష్యత్తు బాగుండాలని వచ్చిన నాయకుడు. అందుకే సూపర్ సిక్స్ ద్వారా అన్ని వర్గాలకు న్యాయం చేస్తాం.

**స్కూలు బిల్డింగులకు వైకాపా రంగులు వేస్తే చదువు వస్తుందా?**

ప్రతీ ఒక్కరు కూటమి మ్యానిఫెస్టో చదువుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా. ఆదాయం పెంచడం తెలిసిన పార్టీ తెలుగుదేశం, ఉద్యోగాలు సృష్టించడం తెలిపిన పార్టీ. అందుకే 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. గుంటూరులోనే ఐటీ టవర్లు కట్టి వర్క్ ఫ్రం హెూం విధానం తీసుకొస్తాం. డీఎస్సీ ఇస్తాం. జాబ్ క్యాలెండర్ పెడుతాం. పిల్లలందర్నీ బాగా చదివిస్తాం. స్కూలు బిల్డింగులకు వైసీపీ రంగులు వేస్తే చదువు వస్తుందా తమ్ముళ్లు. విద్యావ్యవస్థను నాశనం చేశాడు. సాగునీటి వ్యవస్థను, ఆరోగ్య వ్యవస్థను నాశనం చేశాడు. అందుకే కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య భీమా ఇచ్చి ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రుల్లో కూడా వైద్యం చేసుకునే ఏర్పాట్లు చేస్తాం.



**గంజాయిపై చూపిన శ్రద్ధ అభివృద్ధిపై చూపి ఉంటే రాష్ట్రం బాగుపడేది**

గుంటూరులో వైకాపా ఎమ్మెల్యే ముస్తఫా గుట్కా వ్యాపారం చేస్తున్నాడు. అవునా కాదా? సిటీలో దొరికే గంజాయి సరఫరా ఎవరు చేస్తున్నారు? ఎవరు దీనికి కారణం. జగన్ రెడ్డి అనుచరులు ఈ వ్యాపారాలు చేస్తున్నారు. ఈ తెలివితేటలు అభివృద్ధిపై చూపితే బాగుండేది. ముస్లిం కాలేజీ వద్ద ఖాళీ స్థలాలు కబ్జా చేశాడు. వక్ఫ్ బోర్డు ఆస్తులను కబ్జా చేశారు.

ఆటో నగర్‌లో కబ్జాలు చేశారు. ఇన్నర్ రింగురోడ్డు వద్ద 32 ఎకరాలు కబ్జా చేశాడు. ఇంటి పనిమనిషి కొడుకు టిడిపీలో తిరిగాడని దొంగతనం కేసు పెట్టించి చిత్రహింసలకు గురిచేశాడు. ఒక రోజు వస్తుంది. దీనికంతటికి పరిష్కారం జరిగే రోజు వస్తుంది. గుంటూరు డిప్యూటీ మేయర్ వైసీపీ పార్టీతో విసిగిపోయి తెలుగుదేశంలో చేరుతున్నారు. ఒక మహిళ, ఉత్సాహవంతురాలు ఆమెను తప్పకుండా ఆదరిస్తాం. మంచి అవకాశాలు కల్పిస్తాం

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144